## వండర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో లక్ష జనహారతి కార్యక్రమానికి చోటు



16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 8 , జూన్ 2023 16 పేజీలు



- 126 గ్రామాల్లో పండుగ శోభ
- బోట్లు పెట్టి ఆహ్వానించిన మహిళలు
- గట్టి పోలీస్ బందోబస్తు
- జనం ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు
- సాకారమైన రైతుల కల
- సాగు నీటి దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి

# జలహారతికి జన జాతర

ప్రభాతవార్త, సూర్యాపేట : సాగు నీటి వనరులు లేక మెట్ట పంటల సాగుకే రైతన్న పరిమితమయ్యారు. కొన్ని సమయాల్లో భూములు బీళ్లుగా ఉండిపోయాయి, వ్యవసాయమే జీవనాధారమైన రైతన్న సాగు నీటి వనరులు లేక నానా అవస్థలు పడ్డారు. ఒక దశలో భూములను అమ్ముకోవాలనే ఆలోచనకు వచ్చారు. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించారు. ముఖ్యంగా తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లోని ఏడు మండలాల్లో 126 గ్రామాలకు కాళేశ్వరం నీరు అందడంతో మెట్ట పంటల సాగుకు స్వస్తి పలికి వరి సాగుకు శ్రీకారం చుట్టారు. గోదావరి జలాలతో ఆయా గ్రామాలు సస్యశ్యామలమయ్యాయి. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కృషి ఫలితంగా కాళేశ్వరం నీరు మొదటిసారిగా సూర్యాపేట జిల్లాను తాకింది. బీడు భూములకు మహర్దశ కలగడం, వరి పంట పండించి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోగలిగారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండు కుండలా దర్శనమిస్తున్నాయి. ఒక వైపు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి కృష్ణా నీరు మరో వైపు కాళేశ్వరం నుండి గోదావరి



వివరాలు 2 లో..

# అడ్రస్ లేని పట్టదారు పాసు పుస్తకాలు

- అయోమయంలో అన్నదాతలు
- నిధుల లేమితో సరఫరాకు నిరాకరిస్తున్న నిర్వాహకులు
- చేతులెత్తేస్తున్న అధికార యంత్రం

గుండాల ప్రభాతవార్త: భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్ ద్వారా పంపిణీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాలు గత ఆరు మాసాలుగా సరఫరా నిలిచిపోయింది. ఫలితంగా అప్పు సప్పు చేసి భూములు కొనుగోలు చేసిన లబ్ధిదారులు పట్టాదారు పాస్ పుస్తకాల కోసం నిత్యం పోస్ట్ ఆఫీస్‌ల చుట్టు చెప్పులు అరిగేలా ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా భూములు కొనుగోలు ఏసిన రైతులకు 15 రోజులు లోపు పట్టాదారు పుస్తకాలు పోస్టల్ శాఖ ద్వారా అందాల్సి ఉంది. ఇదిలా ఉంటే పాస్ పుస్తకాలను తయారు చేసే నిర్వాహకులతో పాటు వాటిని సరఫరా చేసినందుకు ప్రభుత్వం నుంచి డబ్బులు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే పట్టదారు పాసుపుస్తకాలు పొంది పొరపాటున రైతులు పాస్ పుస్తకాల పోగొట్టుకున్నట్లయితే



2 లో..

## కాళేశ్వరం ప్రాజెక్టుతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రిదే



- సాగునీటి రంగంలో అభివృద్ధితో తెలంగా జలకళలాడుతుంది
- ఎమ్మెల్యే షైళ్ల శేఖర్‌రెడ్డి - కలెక్టర్ పమేలా సత్పత్తి

16 లో..

# జలహారతికి జన జాతర

మొదటి పేజీ తరువాయి



జలాలు, మూసీ ప్రాజెక్టు నుండి నీరు అందడంతో రైతుల ఇబ్బందులు గట్టెక్కాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ ద్వారా కూడా సాగు నీరు అందడం రైతుల ఆనందానికి అవధులు లేవు. ఒక దశలో వ్యవసాయానికి స్వస్తి పలుకుదామనుకున్న రైతాంగానికి మూడు ప్రాజెక్టుల ద్వారా సాగు నీరందడం వారిలో ఆశలు చిగురించాయి. వ్యవసాయం దండగ అనుకున్న రైతులు నేడు పండుగ చేసుకుంటున్నారు. సాగు నీటి కోసం అల్లాడిన రైతన్న నేడు కుంటలు, చెరువులు, కాలువలు జలకళను సంతరించుకోవడంతో మెట్ట భూములు కాస్త మాగాణిగా మారాయి. సంవత్సరానికి రెండు సీజన్లలో వరి పంట పండిస్తున్నారు. పది మందికి అన్నం పెట్టే అన్నదాతగా పేరొందారు సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంత రైతులు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడంలో భాగంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం జిల్లాలో సాగు నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. లక్ష జనహారతి పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమం జన జాతరతో నిండిపోయింది. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని నాగారం, జాజిరెడ్డిగూడెం, సూర్యాపేట, ఆత్మకూరు(ఎస్), చివ్వేంల, పెన్‌పహాడ్, మోతె మండలాల్లోని 126 గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది. నాగారం మండలం ఈటూరులో ప్రారంభమైన లక్ష జనహారతి పెన్‌పహాడ్ మండలం రావిపహాడ్ చెరువు వరకు కొనసాగింది. 68 కిలోమీటర్ల మేరకు ప్రత్యేక అధికారులను నియమించారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానించారు. కొందరు ఎద్దుల బండ్లు, మరికొందరు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో తరలివచ్చారు. బుధవారం ఉదయం నుండే భోజనాలు తయారు చేయడంలో నిమగ్నమయ్యారు. కాలువ గట్ల మీదనే వంటా వార్పు చేశారు. వేసవి కాలం కావడంతో తగిన నీటి సౌకర్యం కల్పించారు. ఎండ తీవ్రత దృష్ట్యా వైద్య బృందాలను అందుబాటులో ఉంచారు. ఎప్పటికప్పుడు మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఇతర అధికార యంత్రాంగం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచారు. ఇదిలా ఉండగా మధ్యాహ్నం 12 గంటలకు చివ్వేంల మండలం డిబిఎం - 71 కెనాల్ వద్ద లక్ష జనహారతి ప్రారంభమైంది. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మంత్రి జగదీష్‌రెడ్డి రైతులతో కలిసి గోదారమ్మకు చీరె, సారె, పసుపు, కుంకుమ, పుష్పాలను సమర్పించి హారతి ఇచ్చి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా గ్రామాల రైతులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా గోదావరి నీళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూశారన్నారు. సీఎం కెసిఆర్ కృషి ఫలితంగా అన్నదాత కల సాకారమైందన్నారు. కాళేశ్వరం లాంటి మహా అద్భుత ప్రాజెక్టులు తెలంగాణను సస్యశ్యామలం చేశాయన్నారు. అమెరికా ఇంజనీర్లు సైతం కాళేశ్వరం ప్రాజెక్టును మెచ్చుకున్నారన్నారు. అపర భగీరధుడు కెసిఆర్ వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకోగలిగామన్నారు. అన్నదాతల ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని, బీడు భూములకు మహర్ధశ కలిగిందన్నారు. జిల్లాలో గణనీయంగా పంటల సాగు పెరిగి ఒదని, సాగు నీటి రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. లక్ష జన హారతి పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించగా అంతకు పైగానే జనం ఈ కార్యక్రమంలో పాల్గొని కాళేశ్వరం జలాలకు హారతి ఇచ్చారు.



# సాగునీటి రంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచింది తెలంగాణ



### పదవులు శాశ్వతం కాదు ప్రజా సేవే ముఖ్యం

### తుది దశకు చేరుకున్న ప్రాజెక్టులు, పూర్తి కావాలంటే మళ్ళీ కేసీఆర్‌కే అధికారం ఇవ్వాలి

### నార్కట్‌పల్లి సభలో శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి.

**నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త :** ఆంధ్ర పాలకుల కబంద హస్తాలలో నలిగిపోయిన తెలంగాణలో తొలి దశ మలిదశ ఉద్యమకారుల కలల సాకారంకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలు పణంగా పెట్టి సాధించిన తెలంగాణ, చిట్ట చివర రాష్ట్రంగా ఏర్పడ్డప్పటికీ కేసీఆర్ పట్టుదల కృషితో సంక్షేమ, సాగునీటి రంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాగునీటి రంగంపై జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒక్కటేమిటి తెలంగాణ అన్ని రంగాలలో దూసుకెళుతూ ఇతర రాష్ట్రాలకు పోటీగా నిలుస్తూనే ఉద్యమకారుల ఆశయాలను సాధిస్తూనే ప్రాజెక్టులను పూర్తి చేసి తెలంగాణలో సాగునీటి రంగంలో గొప్ప ప్రగతిని సాధించి చరిత్ర సృష్టించిన కేసీఆర్ కు రైతులంతా వెన్నుదన్నుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులు పూర్తవుతూ తుది దశకు చేరేకున్నాయని, ఈ సమయంలో రాబోవు ఎన్నికల్లో మళ్ళీ కేసీఆర్‌కే అధికారాన్ని కట్టబెడితే సంపూర్ణంగా పూర్తయి తెలంగాణ సస్యశ్యామలంగా మారుతుందని, బంగారు తెలంగాణ కల నెరవేరుతుందని వెల్లడించారు. అసాధ్యమనునక్కు కాళేశ్వరం ప్రాజెక్టు 4 ఏళ్ళలోనే పూర్తి చేసిప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టుగా కీర్తిని తెలంగాణకు తెచ్చిపెట్టారని వివరించారు. రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చైనా భరించి సాగునీరందించడమే లక్ష్యంగా భావించి ముందుకు సాగుతున్న గొప్ప కార్యదీక్షాపరుడు కేసీఆర్ అని కొనియాడారు, అందుకే దేశవ్యాప్తంగా ప్రజలు కేసీఆర్ పరిపాలనను కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలోని ఏఎమ్మార్ ప్రాజెక్టు, ఉదయసముద్రం, డిండి ప్రాజెక్టు , కాళేశ్వరుం నుండి నల్లగొండకు నీళ్ళు తరలించే కార్యక్రమాన్ని కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం లక్ష ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న ప్రాజెక్టులు దాదాపుగా తుది దశకు చేరుకున్నాయని , త్వరలోనే ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్గి చేసి ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించుకుదామని ఆయన అన్నారు. అన్ని రంగాలలో అభివద్ధి పథంలో ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రజలు ఎన్నికల్లో ఆయనకు మద్దతుగా నిలిచి అధికారం కట్టబెట్టాలని ఆయన కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శంచిన అప్పటి గవర్నర్ నరసింహన్ కేసీఆర్‌ను కళేశ్వరం చంద్ర శేఖర్ రావ్ అని సంభోదించడంలోనే ముఖ్యమంత్రి రైతుల పట్ల చూపిన శ్రద్దను తెలసుకోవచ్చని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1915 కోట్ల 84 లక్షల రూపాయలతో 86 వేల 660 ఎకరాలకు నీరు అందిచడానికి నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్, బొత్తలపాలెం-వాడపల్లి, వీర్లపాలెం, తోపుచర్ల, దున్నపోతుల గండి-బాలేన పల్లి, చాంప్లా తండా, పెద్దగట్టు , అంబాభవాని, పోగిళ్ళ, కంబాలపల్లి, ఐటిపాముల లిఫ్ట్ రిరిగేనషన్ స్కీంల పనులు జరుగుతన్నవని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, ఇరిగేషన్ శాఖ సీఈ అజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి , రిటైర్డ్ సీఈ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఇంజనీర్ రమణ నాయక్ నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ ఆదిమల్లయ్య, జడ్పీటిసిలు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్రస్ లేని పట్టదారు పాసు పుస్తకాలు

మొదటి పేజీ తరువాయి

తిరిగి పొందడానికి మీ సేవలో కేంద్రంలో రూ.300 చెల్లించి దరఖాస్తు చేసుకుంటే తిరిగి ధరని పోర్టల్ నుంచి మరో పట్టాదారు పాస్ట్ పుస్తకం పోస్టల్ శాఖ ద్వారా రైతులకు అందాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందక నిత్యం అనేక మంది రైతులు అటు పోస్టల్ శాఖ, ఇటు రెవెన్యూ కార్యాలయం చుట్టూ నిత్యం చెప్పులు అరిగేలా ప్రదక్షిణలు చేస్తున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూములు కొనుగోలు చేసిన రైతులు పాసుపుస్తకాలు బ్యాంకులో తాకట్టు పెట్టి దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను పొందడానికి కలలుగన్న ఆశలు అడియాసలుగానే మిగిలిపోతున్నాయి. ఇదేమిటని మీసేవ నిర్వాహకులను, సంబంధిత అధికారులను ఆరాధిస్తే పోస్టల్ శాఖకు ప్రభుత్వం నుంచి అందాల్సిన రవాణా చార్జీలు అందని ఫలితంగానే పట్టాదారు పాసుపుస్తకాలను పోస్టల్ శాఖ సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నట్లు వాపోతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టలకు శ్రీకారం చుట్టి భూ సమస్యలను పరిష్కరించేందుకు అనేక మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు అందిస్తూ చక్కని సేవలు అందించేందుకు రూపకల్పన చేస్తే గత ఆరు మాసాలుగా భూములు కొనుగోలు చేసిన రైతులకు ధరణి పోర్టల్ ద్వారా అందాల్సిన పట్టాదారి పాస్ పుస్తకాలకు అతిగతి లేకుండా పోవడంతో ఎవరికి తమ గోడు చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితుల నెలకొన్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత ఆరు మాసాలుగా ధరణి పోర్టల్ ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులకు అందాల్సిన పట్టదారు పాసుపుస్తకాల ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తుంది. ఈ సమస్య గుండాల మండలంలోని అధికంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం ఏ నిర్దేశిక మార్గదర్శకాలను అమలు చేస్తుందో, అదే ఆశయానికి అనుగుణంగా భూములు కొనుగోలు చేసిన రైతులకు సకాలంలో ధరణి పోర్టల్ ద్వారా అందాల్సిన పట్టాదారి పాస్ పుస్తకాలను సకాలంలో పోస్టల్ శాఖ ద్వారా అందించి రైతులకు ఏ మేరకు మెరుగైన సేవలు అందిస్తారో వేచి చూడాల్సిందే.

# సంస్కరణల ద్వారా మరిన్ని సేవలు

**మహబూబాబాద్, జూన్7, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం పాలనలో తీసుకొచ్చిన పరిపాలనలో సంస్కరణల ద్వారా ప్రజలకు మరిన్ని సేవలందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జూన్ 10న నిర్వహించే సుపరిపాలన, 11 సాహితి దినోత్సవం, 14న వైద్యఆరోగ్య దినోత్సవ కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిపాలనలో సంస్కరణలు ప్రవేశపెట్టి వాటి ఫలితాలు ప్రజలకు అందించాలనే గొప్ప ఉద్దేశ్యంతో ప్రజాప్రతినిధుల కోరిక మేరకు మున్సిపాలిటిలు, మండలాలు, గ్రామాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వాటి పనితీరు మెరుగుపరుస్తూ సకాలంలో ప్రజలకు అందజేసినందున తెలంగాణ సుపరిపాలన ఆవశ్యకతను తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 20న నిర్వహించే విద్యాదినోత్సవంలో జిల్లాలో చేపట్టిన 316పాఠశాలల పనులు తెలియజేస్తూ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు అభిలాషఅభినవ్, డేవిడ్, జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి రామారావు, వైద్యశాఖ అధికారి హరీష్‌రాజ్, దశాబ్ధిఉత్సవాల నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్‌ర్యాంకర్ మంద అపూర్వకు

# గవర్నర్ అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 7 ప్రభాతవార్త :**

ఇటీవల ప్రకటించిన యుపీఎస్‌సీ సివిల్స్ ఫలితాలలో 646ర్యాంకు సాధించిన మంద అపూర్వకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ అభినందనలు తెలియచేశారు. హన్మకొండలోని ఎక్సైజ్ కాలనీకి చెందిన మంద అపూర్వ మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను కలిశారు. గవర్నర్ అపూర్వకు మెమెంటోను బహుకరించి శాలువాతో సన్మానం చేశారు. ఈసందర్భంగా గవర్నర్ అపూర్వను సివిల్స్ పరీక్ష ఎలా ప్రిపేర్ అయ్యారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సమాజసేవ చేయాలని గవర్నర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఆచార్య మంద అశోక్‌కుమార్, రజనీదేవి పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం

నడిగూడెం, జూన్ 7 ప్రభాతవార్త



బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని సిరిపురం, నారాయణపురం, నడిగూడెం, తెల్లబెల్లి తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించా లని తల్లిదండ్రులను కోరారు. ఉదయాన్నే తల్లిదండ్రులు ఉపాధి పనులకు వెళ్తుండడంతో ఉపాధ్యాయులు అక్కడికి వెళ్లి ప్రచారం చేశారు. తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్‌కు సహకరించాలన్నారు. పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు మన ఊరు – మన బడి కింద సౌకర్యాలన్నీ కల్పించినందున విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరి, శోభన్‌బాబు, శరత్‌బాబు, ఉపాధ్యాయులు ఉమావతి, అశోక్‌గౌడ్, ప్రకాష్‌రెడ్డి, అక్షపతి, చారి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండుగకు ఏర్పాట్లు

నడిగూడెం, జూన్ 7 ప్రభాతవార్త

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు ఊరూరా చెరువుల పండుగ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నేడు సాయంత్రం 5 గంట లకు పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గ్రామాల్లో డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపుగా బయలుదేరనున్నారు. రైతులు, మత్స్యకారులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు చెరువు కట్టల వద్దకు చేరుకోవాలి. చెరువు గట్లపై ముగ్గులు, తోరణాలతో అలంకరించాలి. కట్ట మైసమ్మ, చెరువు నీటికి పూజ చేయాలి. అనంతరం సభ, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, పాటలు, గోరేటి వెంకన్న రాసిన చెరువోయి మా ఊరి చెరువు తదితర పాటలను వినిపించాలి. పెరిగిన పంటల ఉత్పత్తి వివరాలు, భూగర్భ జలాల పెరుగుదల తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. కరపత్రాలు పంపిణీ చేయాలి. చెరువు కట్టల మీదనే సహపంక్తి భోజనాలు నిర్వహించాలి. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వీఆర్‌ఎలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.

## మొగలాయికోటలో బడిబాట

అనంతగిరి, జూన్ 7 ప్రభాతవార్త



మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు బొల్లికొండ కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా మెరుగైన సౌకర్యాలు కల్పించిందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఆంగ్ల విద్యతో పాటు దుస్తులు, పుస్తకాలు, పౌష్టికాహారంతో పాటు నోట్ పుస్తకాలు కూడా ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బడిబాట కార్యక్రమంలో గ్రామస్తులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ రెహమాన్, బ ండ్ల కరుణాకర్, నాగజ్యోతి, శాంతినగర్ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్, గ్రామ పెద్దలు కత్రం శివాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

సూర్యాపేట రూరల్, జూన్ 7 ప్రభాతవార్త



భారత కీర్తి ప్రతిష్ఠలను పెంచి ప్రపంచ స్థాయిలో ఎన్నో పతకాలు సాధించిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి విచారణ జరపాలని కోరుతూ బుధవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత వ్యవసాయ మార్కెట్ కార్యాలయం సమీపంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బిజెపి పాలించే రాష్ట్రాల్లో మహిళలకు కనీస హక్కులు లేవన్నారు. కుస్తీ పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రెజ్లర్లకు బిజెపి బ్రిజ్‌భూషణ్ చరణ్ సింగ్ శారీరకంగా, మానసికంగా లొంగదీసుకుని కాదన్న వారిని వేధించడం మొదలు పెట్టిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోకపోవడం, ఎంపిని కాపాడే ప్రయత్నం చేయడం మనువాద పోకడ తప్ప మరొకటి కాదన్నారు. నెలల తరబడి ఢిల్లీలో దీక్షలు చేస్తున్న మహిళా రెజ్లర్లను బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేయడం దుర్మార్గమన్నారు. రోజుకొక మాట చెప్పుకుంటూ తప్పించుకు తిరుగుతున్న బిజెపి ఎంపిని తక్షణమే అరెస్టు చేయాలన్నారు. మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, శీలం శ్రీనివాస్, రాధాకృష్ణ, శంకర్, లింగయ్య, రన్‌మియా, వెంకన్న, నారాయణ, హుస్సేన్ పాల్గొన్నారు.

## సదాచార్ ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తెలు, మెట్టెలు అందజేత

సూర్యాపేట టౌన్, జూన్ 7 ప్రభాతవార్త



భావితరాలకు సనాతన ధర్మాన్ని తెలియజేయడంతో పాటు ఆర్థికంగా వెనుక బడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్టు పని చేస్తుందని ట్రస్టు కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల సదాచార్ ట్రస్టు సేవా మందిరంలో ఆర్థికంగా వెనుకబడిన కూరగాయల వ్యాపారం చేస్తున్న బత్తుల వరలక్ష్మి కూతురు పావని వివాహం నిమిత్తం దాతలు మిర్యాల శివకుమార్, కవితల ఆర్థిక సహకారంతో మంగళ సూత్రం, మెట్టెలు అందజేసి మాట్లాడారు. శ్రీ వామనాశ్రమ మహ స్వామిజి ఆశీర్వాదంతో ట్రస్టు అధ్యక్షులు సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తెలంగాణలో దాతల సహకారంతో ఇప్పటి వరకు 82 మంది వివాహం చేసుకుంటున్న వధువులకు పుస్తెలు, మెట్టెలు అందజేశామని తెలిపారు. సూర్యాపేట జిల్లాలోనే 49 మంది వధువులకు పుస్తె, మెట్టెలతో పాటు నూతన వస్త్రాలు అంద జేసినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన హిందూ మతంలోని నిరుపేద కుటుంబాలకు చెంది వివాహం చేసుకునే వారు పెళ్లి పత్రిక, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో తమ కార్యాలయంలో సంప్రదించినట్లయితే పుస్తెలు, మెట్టెలు అందజేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా దాతలు పుస్తెలు, మెట్టెలు ఇవ్వదల్చుకున్నట్లయితే సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్టు సభ్యులు ఈగ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగను విజయవంతం చేయాలి

నడిగూడెం, జూన్ 7 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప ంచాయితీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, బిఎల్‌వోలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ నేడు నిర్వహించే చెరువుల పండుగను విజయవంతం చేయాలన్నారు. చెరువు కట్టలపై చేపట్టే కార్యక్రమాలను క్రమపద్ధతిలో నిర్వహించాలన్నారు. ఈ నెల 20న నిర్వహించే విద్యా దినోత్సవాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. కోదాడ నియోజకవర్గ స్థాయిలో విద్యా దినోత్సవం నడిగూడెంలో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నేడు నిర్వహించే చెరువుల పండుగ నిర్వహణకు ఎన్నెస్పీ డీఈకి ఇంచార్జి ఇవ్వగా చర్చిం చేందుకు తన ఛాంబర్‌కు ఆహ్వానించగా రాలేదని ఎంపిపి అన్నారు. ఏఈకి సమాచారం ఇచ్చినప్పటికీ సమావేశానికి రాలేదని విధుల పట్ల నిర్లక్ష్యం వహిం చడం సరైంది కాదన్నారు. అధికారులంతా సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఎంఈవో సలీం షరీఫ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

కోదాడ టౌన్, జూన్ 7 ప్రభాతవార్త



కొమరబండ వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఒరుగంటి సావిత్రమ్మ 16వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఒరుగంటి పాండు, విజయ లక్ష్మి, నాగప్రత్యూష, నాగ రోహిత్‌ల ఆర్థిక సహకారంతో బుధవారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో 40 మంది విద్యార్థులకు, బస్టాండ్ వద్ద గల 20 మంది యాచకులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు బుస్సా శ్వేత, శారద, పయిడి మర్రి శ్రీదేవి, వంగవీటి లోకేశ్వరరావు, బుస్సా అనిల్‌కుమార్, ఒరుగంటి పాండు, నాగరోహిత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగ విజయవంతానికి సమీక్షా సమావేశం

అనంతగిరి, జూన్ 7 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప ంచాయితీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, బిఎల్ వోలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు నిర్వహించే చెరువుల పండుగను విజయవంతం చేయాలన్నారు. చెరువు కట్టలపై చేపట్టే కార్యక్రమాలను క్రమపద్ధతిలో నిర్వహించాలన్నారు. అధి కారులంతా సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దళితబంధులో మోసపోయిన భాదితులకు అండగా ఉంటాం

**కోదాడ రూరల్, జూన్ 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుడిబండలో దళిత బంధు పథకంలో మోసపోయిన భాదితులను బెదిరింపులకు గురి చేస్తే సహించేది లేదని బహుజన సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండలో దళిత బంధు పథకంలో మోసపోయిన లబ్దిదారులతో ఆయన మాట్లాడారు. ఒక దళిత బంధు పథకాన్ని నలుగురికి పంచారని, లబ్దిదారుల వద్ద అడ్వాన్స్ గా పథకం మంజూరుకు డబ్బులు తీసుకున్నారన్నారు. దళిత బంధు పథకంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటానని స్వాక్షాత్ ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగంగా వెల్లడించారన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఎంపిపి కవితారెడ్డి దళిత బంధు పథకంలో తాము చేసిన అవినీతికి స్వాక్ష్యాలు ఉన్నాయా అని ప్రశ్నించారని, ప్రస్తుతం తమ ముందు ఉన్న



భాదితులే స్వాక్ష్యాలన్నారు. స్వాక్ష్యాలు ఉన్నాయి రాజకీయ సన్యాసం పుచ్చుకుంటారా అని ప్రశ్నించారు. దళిత బంధు పథకంలో అన్యాయం జరిగిన వారందరికీ న్యాయం జరిగే వరకు బహుజన సమాజ్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరు ఉపేందర్, వెంపటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తుల వారికి ప్రభుత్వం చేయూత

**నడిగూడెం, జూన్ 7 ప్రభాతవార్త**



కుల వృత్తులు చేసుకునే వారికి ప్రభుత్వం చేయూతనిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానికంగా బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రజక, నాయి బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి తదితర వృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. గ్రామాల్లో లక్ష రూపాయల వార్షిక ఆదాయం, పట్టణాల్లో రూ. 2 లక్షల వార్షిక ఆదాయం కలిగిన అర్హులకు ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయనుందన్నారు. 18-55 సంవత్సరాల్లోపు వారికి ఈ సహాయం అందుతుందన్నారు. ప్రభుత్వం విధి విధానాలు రూపొందించినందున ఈ నెల 9 నుండి కుల వృత్తుల వారు మీ సేవా కేంద్రాల్లో ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపిపి జ్యోతి కోరారు.

## కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి జూనియర్ లైన్‌మెన్ మృతి

**పాలకవీడు, జూన్ 7 ప్రభాతవార్త**

కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి జూనియర్ లైన్‌మెన్ మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం యల్లాపురం గ్రామానికి చెందిన పోలగాని వెంకటేశ్వర్లు(40) నేరేడుచర్ల మండల కేంద్రంలో జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భార్య తరపున ఆస్తుల విషయంలో ఇటీవల తరుచూ ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. తరుచూ గొడవలతో విసిగిపోయిన పోలగాని వెంకటేశ్వర్లు తన వ్యవసాయ పొల ంలో బుధవారం తెల్లవారుజామున పురుగుల మందును తన వెంట తీసుకెళ్లి అక్కడే తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఉదయాన్నే పొలాల వైపు వెళ్లిన రైతులు మృతుడిని చూసి పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వివరాలు సేకరించారు. మృతుని తమ్ముడు పోలగాని రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

**మునగాల, జూన్ 7 ప్రభాతవార్త**



మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం మండల పరిధిలోని ముకు ందాపురం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రణబోతు అప్పిరెడ్డి, బొల్ల శ్రీధర్‌రెడ్డి, బొల్ల సైదిరెడ్డి, పందిరి బ్రహ్మారెడ్డి, విలాసకవి వేణుగోపాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ ప్రమాదానికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి

**ఆలేరు, జూన్ 7, ప్రభాతవార్త:**

కేంద్ర రైల్వే శాఖ నిర్లక్ష్యం కారణంగా, ఒడిస్సా రాష్ట్రంలోని బాలేశ్వర్ జిల్లా బహాగాన రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ఘోర రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రమాదానికి బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం కారణంగా వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలు బలి తీసుకుందని, వేలాది మందిని క్షతగాత్రులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వేలలో ప్రయాణికుల రక్షణను, ప్రభుత్వం గాలికి వదిలేసిందని రైల్వే వ్యవస్థలో మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా తాత్సారం చేయడం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో పెట్టిన దీపాలుగా



మారుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సీఐటీయు మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, ఎస్ఎస్ మాజీ డైరెక్టర్ మోడీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తులు చేసుకోవాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన కుల వృత్తిదారులకు నూరు శాతం సబ్సిడీతో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నందున ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 20లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, రేషన్ కార్డు, పాస్ ఫోటో తదితర ధృవీకరణ పత్రాలతో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇతర సమాచారం నిమిత్తం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి కార్యాలయంలో స ంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## గోదారికి జన హారతి

**ఆత్మకూర్ఎస్, జూన్ 7, ప్రభాతవార్త:**



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా బుధవారం గోదారి జలాలకు జన హారతులు నిర్వహించారు. మడల పరిధిలోని కోటి నాయక్ తండ వద్ద ఎస్ఆర్ఎస్‌పిడిబియం 71 మెయిన్ కెనాల్ వద్ద ప్రజలు రాజకీయ నాయకులు అధికారులు బారీగా తరలివచ్చి కాళేశ్వరం జన గగా హారతి కార్యక్రమలో పాల్గొని గోదావరి జలాలకు హారతులు ఇచ్చారు. జెడ్‌పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో గోదావరి జలాలకు మంగళహారతులు ఇచ్చి పూలు వెదజల్లారు. మహిళలు మంగళహారతులతో గోదారమ్మకు పూజలు నిర్వహించారు. కాళేశ్వరం జన హారతి మంత్రి జగదీష్‌రెడ్డి రాకపోవడంతో నిరుత్సాహంకు లోను అయ్యారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు మహిళలు ఎండవేడికి లోనయ్యారు. అధికారులు కార్యక్రమానికి సరైన ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**మోతె, జూన్ 7, ప్రభాతవార్త:**




ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పించిందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు అనంతుల వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన సౌకర్యం, ఆంగ్ల విద్యతో పాటు ఉచిత దుస్తులు, ప్రభుత్వ సరఫరా చేస్తుందన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వం కల్పి స్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయులు, సింహాద్రి, రాములు, విజయలక్ష్మీ, అరుణ, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం

**చిట్యాల, జూన్ 7 ప్రభాతవార్త**

ఖరీఫ్ సీజన్‌లో పండిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను పెంచడంపై బిజెపి సీనియర్ నాయకుడు చికిలంమెట్ల అశోక్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పెసర్లపై 10 శాతం కనీసం మద్దతు ధరను పెంచడంతో పాటుగా వరి పంటకు కనీస మద్దతు ధరను 7 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. వరి క్వింటాలు ధర తాజా పెంపుతో రూ. 2183 పెసర్లు క్వింటాల్ ధర తాజా పెంపుతో రూ. 8558 నిర్ణయం తీసుకోవడం పట్ల రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## కరపత్ర ఆవిష్కరణ

**ఆత్మకూర్ఎస్, జూన్ 7, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి జరుగు శ్రీ కంఠమహేశ్వర స్వామి చతుర్థ కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో కరపత్రములు ఆవిష్కరించారు.

# ప్రశ్నిస్తే చంపుతారా : అడ్వకేట్ యుగంధర్

**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**



నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేసి చంపుతారా అని దాడికి గురైన అడ్వకేట్ పరెపాటి యుగంధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్లో అఖిలపక్ష నాయకులతో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ రెండు పర్యాయాలు గెలిచి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇసుక రవాణా భూ దందా కొనసాగిస్తున్నాడని వీటిని ప్రశ్నించినందుకే దాడులు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని అన్నారు. గతంలో పాల్వాయి నగేష్, మల్లేపాక సాయిబాబాతో పాటు నూతనకల్ మండలంలో కానిస్టేబుల్ ఐలయ్య, మోత్కూరులో ఒక విలేకరిపై ఇప్పుడు తనపై దాడులు చేయించారని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం విప్లవాలకు పురిటి గడ్డ అని దాడులకు భయపడేది లేదని అన్నారు. గాదరి కిషోర్‌కుమార్‌ను తుంగతుర్తి నుండి సాగే నంపే వరకు తన ప్రాణం పోయేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటానని చెప్పారు. అవసరమైతే తుంగతుర్తిలో గాదరి కిషోర్‌కుమార్ ఓటమికి తన ప్రాణాన్ని అర్పిస్తానని అన్నారు. ఎమ్మెల్యే స్థానికేతరుడు కాబట్టే ఈ ప్రాంత ప్రజలను దోపిడికి గురి చేస్తూ ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తున్నారని స్థానికుడైతే దాడులు చేయించేవారు కాదని ఏ పార్టీ అయిన స్థానికుడికి అది మాదిగ సామాజికవర్గానికి టికెట్ ఇవ్వాలని కోరారు. ఎన్నికల ముందు తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరికి జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు చేయలేదని నియోజకవర్గంలో ఇప్పటికి ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వనందుకా, దళిత బంధులో దళితులకు దక్కాల్సిన 10 లక్షలకు నాలుగు లక్షల నుండి ఐదు లక్షల వరకు ఇచ్చిన దానికి ప్రశ్నించినందుకు సహజ వనరులైన ఇసుక దోపిడికి గురవుతుంటే ఎమ్మెల్యే తనకేం సంబంధం లేదంటూ ఒక్కరోజు కూడా నిలిపివేయడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని, తడిసిన ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయలేదని ప్రశ్నించినందుకు దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. దళిత బంధులో అవినీతి జరిగిందని ధాన్యం కొనుగోలులో అనేక కుంభకోణాలు జరిగాయని ఒక పత్రిక ఆధారాలతో సహా బయటపెడితే దానిపైన ఎమ్మెల్యే ఎందుకు విచారణ జరపలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాట తప్పి ఎన్నికల్లో దళితులు ఓట్లు వేయరనే భయంతో మూడెకరాల హామీని మర్చి పోవడానికి దళిత బంధులో పది లక్షలు ఇస్తానని చెప్పారని మూడెకరాలకు మూడు కోట్లు రూపాయలు వస్తాయని ప్రభుత్వం ఇంకా రెండు లక్షల 90 కోట్ల రూపాయలు ప్రతి దళితుడికి బాకి పడే ఉందని చెప్పారు. ఇప్పుడు కుల వృత్తులకు లక్ష రూపాయలు ఇస్తానని దొంగ మాటలు చెబుతూ ఓట్లు దండుకోవడానికి వస్తున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం గంజాయికి కేంద్రంగా మారిందని అన్నారు. తనపై దాడి జరిగిందని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కూడా పోలీసులు ఇప్పటి వరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా కానిస్టేబుల్ చెప్పినట్లుగా కేసు చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. యుగందర్‌పై దాడిని ప్రతి వాళ్లు ఖండిస్తున్నారని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. యుగందర్‌కు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్, కందుకూరి అంబేద్కర్, బిఎస్పీ నాయకులు కందకూరి నరేష్, బిజెపి నాయకులు మల్లేపాక సాయిబాబా, పేరాల పూలమ్మ, వీరన్న, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**




ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ బెడద కరుణాకర్, కోట్యనాయక్ తండా సర్పంచ్ ధరావత్ హైమావతి అన్నారు. నాబార్డు వారి సహకారంతో ఫైన్, మార్పు సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక అక్ష రాస్యతపై మామిడాల, కోట్యనాయక్ తండా గ్రామాల్లో అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికి బ్యాంకులు ఆర్థిక లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని ఇప్పుడు వ్యవస్థ మొత్తం డిజిటల్ రంగంలో ఉన్నదని గ్రామాల ప్రజలందరు బ్యాంకుల ద్వారా లావాదేవీలను జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఫౌండేషన్ చైర్మెన్ మధు, మార్పు సొసైటీ అధ్యక్షుడు పోరేల్ల విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల పరమార్శ

**చౌటుప్పల్, జూన్ 7 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలకి చెందిన పెడకంటి మధు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. బుధవారం విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరమార్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మధు మృతి చెందడం పట్ల ఆ కుటుంబాన్ని ఓదార్చి తనవంతుగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆడ పిల్లల చదువుకు తనవంతు సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, సుల్తాన్ రాజు, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, అచ్చిని గణేష్, ప్రవీణ్ తదితరులున్నారు.

# కాళేశ్వరం జలాలతో బీడు భూములు సస్యశ్యామలం : ఎమ్మెల్యే

**నాగారం 07 ప్రభాతవార్త**





కాళేశ్వరం జలాలతో ఎస్సారెస్పీ కాలువల ద్వారా తుంగతుర్తి నియోజకవర్గంలోని బీడు భూములు సస్యశ్యామలంగా మారాయని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం లక్ష జన హారతి కార్యక్రమంలో భాగం గా మండల పరిధిలోని ఈటూరు గ్రామం లోని ఎస్సారెస్పీ 71 డిబిఎం కాలువ నుండి డి.కొత్తపల్లి గ్రామంలోని ఎస్సారెస్పీ 71 డిబిఎం కాలువ వరకు లక్ష జన హారతి కార్యక్రమంలో భాగంగా గోదావరి జలాలకు జడ్పి చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగందర్‌రావుతో కలిసి మహిళలు, రైతులు మంగళహారతులు, బంతిపూలు, పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ అపర భగీరథుడు సిఎం కెసిఆర్ వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యమైందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతం లోని బీడు భూములు సస్యశ్యామలంగా మారాయని అన్నారు. గత పాలకులు ఎస్సారెస్పీ కాలువలను తవ్వి వదిలేసారని విమర్శించారు. భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి కలలను సాకారం చేస్తూ సిఎం కెసిఆర్ ఎస్సారెస్పీ కాలువల ద్వారా తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు కాళేశ్వరం జలాలు అందజేస్తున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజరవర్గంలో గ్రామాల్లోని చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 10 లక్షల క్వింటాల ధాన్యం పండిందన్నారు. 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు భీమా సంక్షే పథకాలు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. కులవృత్తులకు లక్ష రూపాయల పథకాన్ని సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందినవారు లక్ష రూపాయల కులవృత్తుల పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి కిరణ్‌కుమార్, ఎంపిపి కూరం మణి వెంకన్న, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగందర్ రావు, వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎస్సారెస్పీ డిఈ పిచ్చయ్య, ఎంపిడిఓ శోభరాణి, మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, సర్పంచ్‌లు పేరాల సరిత యాదగిరి, బోయిని శోభ లింగమల్లు, యారాల నరసింహారెడ్డి, కుంభం కరుణాకర్, నరసింహారెడ్డి, నాయకులు కల్లెట్లపల్లి శోభన్‌బాబు, చిల్లర చంద్రమౌళి, దోమల బాలమల్లు, తరాల ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**చౌటుప్పల్, జూన్ 7 ప్రభాతవార్త**




సమాజాభివృద్ధి కోసం లన్స్ క్లబ్ అందిస్తున్న తోడ్పాటు అభినంద నీయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండంలోని అంగన్‌వాడి పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న చిన్నారుల కోసం సమకూర్చిన కుర్చీలను ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా అంగన్‌వాడి టీచర్లకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్‌లోని అంగన్‌వాడీలను బలోపేతం చేయడం కోసం లయన్స్ క్లబ్ అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమన్నారు. కాగా ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ వలిగొండ రోడ్డు నుంచి లయన్స్ కంటి ఆస్పత్రి వరకు సిసి రోడ్డు వేయాలని కోరగా వెంటనే స్పందించి అందుకు చర్యల ఉతీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కాసుల వెంకటేశం, కటికం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, నాంపల్లి రమేష్, బొడిగె బాలక్రిష్ణ, ఎండి.అతహార్‌పాషా, పోలోజ శ్రీనివాసచారి, ఉప్పు ఆంజనేయులు, వనం రాజు, ప్రతాప్‌రెడ్డి, దాచెపల్లి శ్రీను, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.

# పద్మశాలి సంఘం నియోజకవర్గ అధ్యక్షునికి సన్మానం

**తిరుమలగిరి 07 ప్రభాతవార్త**

తుంగతుర్తి నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పొన్నం వెంకట్‌ను మాలిపురం గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ పటిష్టత కొరకు ప్రతి ఒక్కరు సంఘటితంగా కృషి చేయాలని కోరారు. అనంతరం పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాలిపురం గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఉమేష్, ఉపాధ్యక్షులు సోమయ్య, కార్యవర్గ సంఘం సీనియర్ నాయకులు వంగరి సోమయ్య, మల్లయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాములు, చేనేత సంఘం సమన్వయకర్త బ్రహ్మాం, శేషగిరి, మద్దూరి కృష్ణమూర్తి, రాములు, వెంకన్న, సోమకృష్ణ, రవి, సోమయ్య, శేఖర్, మధు, జయరాములు, రాజు, ఉపేందర్, మల్లయ్య, సిద్దిరాములు, కృష్ణ, గణేష్, సులోచన తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నియోజకవర్గ సాగు నీటి దినోత్సవ వేడుకలు

- దేశమే అబ్బురపడేలా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు
- పండుగ వాతావరణంలో రాష్ట్ర ప్రగతిని చాటేలా జూన్ 2నుండి 22 వరకు ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి.

హుజూర్‌నగర్ జూన్ 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు నిండి 10వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సూచనలు, ఆదేశాల మేరకు జూన్ 2నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని హుజూర్‌నగర్ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాపార్ క్ నుండి భారీ రా ్యలీతో బయలుదేరి ముత్యాలమ్మ గుడి, శివాలయంలో ప్రే త్యేక పూజలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర అవ తరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గ స్థాయి సాగునీటి దినోత్సవంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొనా న్నరు. అనంతరం మాట్లా డుతూ అమరుల ఆశయాలకు అను గుణంగా తెలంగాణను తీసుకు రావడం జరిగిందని, ఈ తొమ్మి ది సంవత్సరాలలో వినూత్న పథకాలు అమలుచేస్తూ అన్ని రంగాలలో రాష్ట్రం అద్భుత ప్రగతిని సాధించింది. ఈసంద ర్భంగా తెలంగాణ తొమ్మి దేళ్లలో సాధించిన విజయాలను, ప్రగతిని తెలియచెప్పేలా ఉత్స వాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రజా ప్రతి నిధులు, అధికారులు, ప్రజలు అందరి సహకారం తో గ్రామ, పట్టణ స్థాయిలో భాగ స్వాములను చేస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. తొమ్మిది సంవత్స రాల కాలంలో కెసిఆర్ అద్భుత పరి పాలనతో రాష్ట్రం అనేక రంగాలలో విజయం సాధించి పరిపాలన దక్షతనివిమర్శకుల ప్రశంసలు పొందారన్నారు. వ్యవసాయరంగంలో ఎక్కువ లాభపడిన జిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లా అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా గత 4 సంవత్సరాలుగా 40 లక్షల మె ట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి దేశానికి అన్నం పెట్టి అన్నపూ ర్ణగా ఎదిగిందన్నారు. తెలంగాణ రైతు దినోత్సవం మొదలుకొని జూన్ 22న నిర్వహించే అన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించాలన్నారు. తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవులను సత్క రించాలని, తెలంగాణ గిరిజన దినోత్సవం సందర్భంగా గిరిజనులను పిలిచి కార్య క్రమాలను నియోజక వర్గ, జిల్లాస్థాయిలో నిర్వహించా లన్నారు. తెలంగాణ మంచినీళ్ల పండుగ సందర్భంగా అన్ని వాటర్ ట్యాంకుల వద్ద గతంలో నీటికోసం మహిళలు పడిన ఇబ్బందులు ప్రస్తుతం నాడు, నేడు ఫోటోలతో సహా తెలియజేసే ప్రయత్నం చేయాలని, మిషన్ భగీరథ కార్య క్రమం ద్వారా ఫ్లోరోసిస్ సమూ లంగా నిర్మూలించామన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సంఘం ప్రధాన కార్యదర్శులు, ఆర్పీలు, మున్సి పల్ సిబ ్బంది పాల్గొన్నారు.

## మాదారం రావిలో గాలి వాన బీభత్సవం

బీబీనగర్, జూన్ 7 ప్రభాతవార్త





బీబీనగర్ మండలం మాదారం, రావిపహాడ్, రావిపహాడ్ తండాల్లో బుధవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. భారీ గాలితో కూడిన వర్షం కురియడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. ఇంటి పైకప్పులు సైతం లేచి విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం ఆగిపోయిన తర్వాత రోడ్ల మీద పడ్డ చెట్లను తొలగించి విద్యుత్ సరఫరా అందించారు. ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## పలు గ్రామాలలో బీభత్సవం సృష్టించిన గాలివాన


గుర్రంపోడ్, జూన్ 7, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలంలోని పలు గ్రామాలలో సాయంత్రం సమయంలో అకస్మాతుగా గాలివాన బీబత్సవం సృష్టించింది. మండల పరిధిలో గల ములకలపల్లి గ్రామంలో పూల నగేష్ ఇంటిపై గల నాలుగు అర్రల రేకులు గాలివానకు లేచి ప్రక్కవారిండ్లపై పడ్డాయి. భార్యభర్తలు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి రోజువారీగా కూలీపనులు చేసుకుంటూ పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. ఇలా అకస్మాతుగా వాళ్ళకు ఉన్న ఆధారం ఇంటి రేకులు పోయేసరికి కుటుంబీకులు భాగోద్వేగానికి గురయ్యారు. అక్కడికి చేరుకున్న గ్రామస్తులు పెద్దలు ధైర్యం చెబుతూ వెంటనే మండల అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం వచ్చేలా చేస్తామని చెప్పారు.

## సాగునీటి ప్రాజెక్టులపై సవితి తల్లిప్రేమ చూపిస్తూ సాగునీటి దినోత్సవం చేసుకోవటానికి మీకు అర్హత ఉన్నదా: దైదరవీందర్

నకిరేకల్,జూన్ 7, ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సాగునీటి దినోత్సవం చేయటానికి నకిరేకల్ నియోజకవర్గంలో ప్రాజెక్టులపై సవతితల్లి ప్రేమ చూపిస్తూసాగునీటి దినోత్సవం చేయటానికి మీకు అర్హత ఉన్నదా? చిరుమర్తి లింగయ్య అని అన్నారు. పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి 80శాతం పూర్తి చేసిన బ్రాహ్మణవెళ్లంల ప్రాజెక్టు పూర్తి చేయడానికి 9 సంవత్సరాలు సరిపోలేదా మిగిలిన భూసేకరణ ఎందుకు చేయలేదు. ప్రాజెక్టు ప్రారంభం అయి 18 సంవత్సరాలు అవుతున్న పూర్తి చేయకుండా కాళేశ్వరం పూర్తి చేయటం ఈప్రాజెక్టుపై సవితి తల్లి ప్రేమ చూపియ్యటం కాదా అని అన్నారు. 2005లో 30టియంసి నీళ్ళు 4లక్షల ఎకరాలకు సాగునీరు, 510 గ్రామాలకు త్రాగునీరు అందించే ఈ ప్రాజెక్టుపై ఇంత నిర్లక్ష్యమా పాలకుల సవితి తల్లి ప్రేమ కారణంగా మూసీప్రాజెక్టు ఉనికే ప్రశ్నార్థకంగా మారలేదా? మూసి ప్రాజెక్టు నిర్మించి 50 సంవత్సరాలు అవుతున్నా నేటికి అభివృద్ధికి నోచు కోలేదు. నకిరేకల్ నియోజకవర్గంలోని పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, అయిటి పాముల లిఫ్ట్, బ్రాహ్మణవెల్లంలా ప్రాజెక్టులకు ఎన్ని నిధులు తెచ్చి ఖర్చు చేసావో ప్రజలకుచెప్పి సాగునీటి దినోత్సవం జరుపుకోవాలని కాంగ్రెస పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని మృతదేహంతో రోడ్డుపై ధర్నా

మఠంపల్లి జూన్ 7 ప్రభాతవార్త



మఠంపల్లి మండలకేంద్రంలో హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో టాటా ఏసి, బైక్ ఎదురెదురుగా ఢీకొని మంగళవారం మండలకేంద్రానికి చెందిన సత్తారపు వీరయ్య మృతి చెందాడు. అతనిని పోస్టుమార్టం నిమిత్తం మంగళవారం రాత్రి పోలీసులు ఏరియా ఆస్పత్రికి తరలించారు. బుధవారం పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతుని బంధువులుమృతదేహాన్ని మండలంలోని బక్ క్మంతులగూడెం ప్రధాన రహదారి వద్ద మృతికి కారణమైన రైస్‌మిల్ వద్ద రోడ్డుపై ఉంచి ధర్నా నిర్వహిస్తుండటంతో విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ ఎస్ఐ వెంకటరెడ్డి సంఘటన స్థలం వద్దకు చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని కుటుంబ సభ్యులకు వివరించి రోడ్డుపై ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు. బాధితుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని తీసుకు వెళ్లేది లేదని, మృతికి కారణమైన టాటా ఏసి రైస్‌మిల్ ఓనర్ వద్ద మృతదేహాన్ని ఉంచి బాధితులు భీష్మించుకు కూర్చున్నారు. పోలీసులు బాధి తులకు న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామని నచ్చజెప్పేందుకు ప్రయత్నం చేసినప్పటికీ రాత్రి 9గంటల వరకు ఫలితం లేకుండా పోయింది. బాధితులు మాట్లాడుతూ తమ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించేవరకు మృతదేహాన్ని ఇక్కడ నుంచి తరలించే లేదని పోలీసులతో వాదిస్తున్నారు.

## 2023 24 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ పథకము యందు సీట్లకు లాటరీ పద్దతి ద్వారా విద్యార్థుల ఎంపిక

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



2023 24 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ పథకము యందు గల (90) సీట్లకు లాటరీ పద్దతి ద్వారా విద్యార్థుల ఎంపిక కార్యక్రమం గిరిజన అభివృద్ధి అధికారి నల్లగొండ ఎస్.పి.రాజ్‌కుమార్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం నల్లగొండలో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించారు. ఇట్టి లక్కీడ్రా యందు అధికారులు ఎస్.సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్‌నాయక్, డి.వెంకటేశ్వర నాయక్, ఏసియంఓ (పియంఆర్సి), మోహన్‌రావు సూపరింటెండెంట్ (డిఈఓ) కె.రమేష్‌కుమార్ ఏటిడివో ఎస్.మహేష్, స్పోర్ట్స్ ఆఫీసర్ యండి అతీక్ అహ్మద్, పరిపాలనఅధికారి ఎఫ్‌ఏసి,కార్యాలయ సిబ్బంది దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, వారి యొక్క తల్లిదండ్రుల సంరక్షకుల / గిరిజన సంఘాల నాయకుల సమక్షంలో లాటరీ ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి ఎస్.పి.రాజ్‌కుమార్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఓజో ఫౌండేషన్ ఆర్థిక సహాయం

మఠంపల్లి జూన్ 7 ప్రభాతవార్త



ఇటీవల మండలంలోని పెదవీడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ముత్యాల బ్రహ్మచారి కుటుంబ సభ్యులకు ఓజోఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఫౌండేషన్ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, దేవాలయాలు, పాఠశాలలు, నిరుపేద కుటుంబాలకు ఆర్థికసహాయం అందజేస్తూ వారికి అండగా ఉంటున్నారని తెలిపారు. మృతుడు ముత్యాల బ్రహ్మచారి కుటుంబానికి ఓజో ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్లావుల శివశంకర్‌యాదవ్, చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన వివోఏల పంచాయతీ

**చందుర్తి, ప్రభాతవార్త :**



తన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వివోఏలు గత నెల రోజుల నుండి సమ్మె చేస్తుండగా సమ్మె నుండి మండల వివోల అధ్యక్షురాలు స్వరూప, ఎన్గల్ వివోఏ శేషాద్రి బయటకు వచ్చి విధుల్లో చేరారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో విధుల్లో చేరుతున్నట్లు ఏపీఎం రజితకు వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో కోపోద్రిక్తులైన మిగతా వివోఏలు ఇద్దరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిలదీయగా బుధవారం మండల అధ్యక్షులు స్వరూప, శేషాద్రిలు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాలను పిలిపించి గురువారం విచారణ చేపడతామని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఏదేమైనా వివోఏల పంచాయతీ పోలీస్ స్టేషన్‌కు చేరింది. ఇదిలా ఉండగా మండల వివోల అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాటకు కట్టుబడి ఉంటామన్నారు. మంత్రి దయాకర్‌రావు మాట మేరకు సమ్మెను విరమించి విధుల్లో చేరడం జరిగిందని, దీనిని మా తోటి వివోలు డబ్బులు తీసుకుని సమ్మెకు తూట్లు పొడిచారని మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. తమపై అసత్య ఆరోపణలు చేసినందుకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## ఎంపిటిసి నిధులతో బోర్ మంజూరు...

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని చిన్న లింగాపూర్ గ్రామంలో ఎంపీటీసీ బైరినేని రాము నిధులతో తంగళగడ్డలోని స్మశాన వాటికకు బోర్, మోటార్ మంజూరు కాగా బోర్ వేయుటకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఎంపీటీసీ నిధులు దాదాపు రూ.1.90 లక్షలతో బోరు మోటారు మంజూరు చేసి వేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపిటిసి రాము తంగలగడ్డ నివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ శ్యాగ యాదగిరి, శ్యాగ రవి, కొమురయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి లక్ష్య సర్టిఫికెట్

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి మరో అరుదైన గుర్తింపు లభించింది. నేషనల్ హెల్త్ మిషన్ వారు ప్రకటించిన ఫలితాల్లో లేబర్ రూమ్ విభాగంలో 86 శాతం మెటర్నటీ ఆపరేషన్ థియేటర్ విభాగంలో 86 శాతంతో లక్ష్య సర్టిఫికెట్ పొందింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లక్ష్య సర్టిఫికేషన్‌లో ప్రసూతి విభాగంలో రెండు అంశాలపై లేబర్ రూమ్, మెటర్నటీ ఆపరేషన్ థియేటర్లో గర్భిణీలకు అందిస్తున్న సేవలు, సర్వీస్ ప్రొవిజన్, పేషెంట్స్ రైట్స్, ఇన్పుట్స్, సపోర్ట్ సర్వీస్, క్లినికల్ సర్వీసెస్, ఇన్ఫెక్షన కంట్రోల్, క్వాలిటీ మేనేజ్మెంట్, అవుట్ కమ్స్ ఇలా 8 అంశాలపై నేషనల్ టీం పరిశీలించి మార్కులు వేశారు. ప్రతి విభాగంలో 100 మార్కులకు గాను 86 శాతంతో లక్ష్య సర్టిఫికెట్ పొందింది. ఈ సర్టిఫికేషన్ పొందడం వల్ల సంవత్సరానికి 3 లక్షల బహుమతిని అందజేస్తారు. ఇలా మూడు సంవత్సరాలు ఇస్తారు. ఈ నగదు బహుమతిని దవాఖాన అభివృద్ధి కొరకు వాడుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా మెడికల్ సూపరిండెంట్ మహేష్‌రావు మాట్లాడుతూ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్యే రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రోత్సాహం వల్లనే ఈ సర్టిఫికెషన్ సాధించగలిగామన్నారు. వైద్యులు, సిబ్బంది అందించిన సహకారం ఎనలేనిదన్నారు.

# సాగునీటి రంగంలో చారిత్రక పురోగతి సాధించాం






**- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు**

**- ఘనంగా సాగునీటి దినోత్సవ వేడుకలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాగునీటి రంగంలో చారిత్రక పురోగతి సాధించామని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన సాగునీటి వేడుకలలో ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. తాగునీటి రంగంలో రాష్ట్రం సాధించి పురోగతి వివరాలను వివరిస్తూ రూపొందించిన పుస్తకాలను వారు ఆవిష్కరించారు. ప్రభుత్వం సాగునీటి రంగంలో చేపట్టిన మిషన్ కాకతీయ, భారీ ప్రాజెక్టల నిర్మాణం, చెక్ డ్యాంల నిర్మాణాలను తెలియజేస్తూ రూపొందించిన వీడియోలను వేడుకలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ 1969 ఉద్యమ సమయంలో ఉద్యోగాలు, నిధులు నినాదం ఉండేదని, ఆ తరువాత మన ప్రాంతాలలో గొలుసు సమయంలో కట్టు చెరువులు, నీటి వనరులను ధ్వంసం చేస్తూ గ్రామీణ జీవితాలను అతలాకుతలం చేశారని అన్నారు. ఉమ్మడి పాలనలో గంగాళంలా ఉన్న మన చెరువులను తాంబాలంలా మార్చారని ఆవేదన చెందామని ఆయన గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో ప్రజలను మభ్య పెట్టే దిశగా ప్రాణహిత చేవెళ ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు ఆన్ రికార్డు ఈ ప్రాంతానికి పనికి రాదని, నీళ్లు రావని చెప్పడం జరిగిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రాంత అవసరాలు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దార్శనికతతో మహారాష్ట్ర ప్రభుత్వంలో చర్చించి చారిత్రాత్మక ఒప్పందం చేసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ముందస్తు చిన్న నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సారించి ఉమ్మడి రాష్ట్రంలో ధ్వంసమైన చెరువుల పునరుద్ధరణ దిశగా కాకతీయ రాజుల స్ఫూర్తితో మిషన్ కాకతీయ పథకాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సైతం 218 కోట్లను ఖర్చు చేసి, 650 చెరువులను పునరుద్ధరించారని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్ట చర్యల కారణంగా పెద్దపల్లి జిల్లాలో సాగు విస్తీర్ణం ఒక లక్ష 80వేల ఎకరాల నుంచి 2లక్షల 86వేల ఎకరాలకు చేరిందని, దాదాపు 30శాతం సాగు విస్తీర్ణం పెరిగిందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ జీవితంలో నీరు జీవాధారం, ప్రాణాధారమని, ప్రత్యేక రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రధానంగా సాగునీటి రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంతాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రేణుక, జడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# రెండు నెలలు గడస్తున్నా కల్లాల నుండి వరి ధాన్యాన్ని తరలించకపోవడం సిగ్గుచేటు...

**- దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మళ్లీ మోసం చేస్తుంది**





**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి ఉమేష్‌రావు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో రైతులతో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీటి ఉమేష్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉమేష్‌రావు మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లోని ధాన్యాన్ని పరిశీలించి, ధాన్యాన్ని వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. వర్షాలు తీవ్ర స్థాయిలో పడే నేపథ్యంలో చిన్న సెంటర్లో కూడా ఐదు, ఆరు వేల బస్తాల ధాన్యం నిల్వ ఉండడం సిగ్గుచేటు అని అన్నారు. తాలు, తరుగుతు పేరుతో రైతులను నట్టేట ముంచుతున్న వారికి రైతుల ఉసురు తగులుతుందని శాపించారు. రైతులు సంబరాలు, దశాబ్ది ఉత్సవాలు ఎందుకు చేస్తున్నారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు తప్ప ఏ ఒక్కరూ బాగుపడలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇక్కడ ఉన్న మంత్రిని ప్రజలు రెండు, మూడు సార్లు ఓట్లేసి గెలిపిస్తే రైతుల, నిరుద్యోగుల, కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలను అన్ని రంగాల్లో వెనక్కు నెట్టారని ఫైర్ అయ్యారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో సిరిసిల్ల నియోజకవర్గంలో లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్న హామీ ఎటు పోయిందని ఎద్దేవా చేశారు. అప్పర్ మానేరు మూడున్న కోట్లు వెచ్చించి కనీసం పూడిక కూడా తీయకుండా నీటి సామర్థ్యాన్ని తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అసమర్ధ పాలన కొనసాగుతుందని, ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఇకనైనా జిల్లా యంత్రాంగం స్పందించి కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతులకు అండ వుండి, పోరాటం చేయవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, మండల కాంగ్రెస్ నాయకులు కొత్త రవిగౌడ్, ఎడమల భూపాల్‌రెడ్డి, కటకము రాజశేఖర్, పాలకుర్తి అజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి, బత్తుల మల్లేశం, గోగు రాములు, బుర్ర రాములు, కిషన్, అలువాల రాజేశం, గ్రామ కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన సమావేశం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలంలోని జిడినగర్‌లో క్యాన్సర్ నివారణపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, తానా ఫౌండేషన్, ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన శిబిరాన్ని గ్రామంలో బుధవారం నిర్వహించారు. క్యాన్సర్ నుంచి ఎలా బయట పడాలనే దానిపై వైద్యులతోపాటు వచ్చిన కళాకారులు పాటల రూపేనా గ్రామస్తులకు అవగాహన అయ్యే రీతిలో ప్రదర్శించారు. అనంతరం 160 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సభ్యులు, హార్వర్డ్ మినిస్ట్రీ బృందం, గ్రామ సర్పంచ్ సూర సమ్మయ్య తదితరులున్నారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, జూన్ 7 ప్రభాతవార్త



భువనగిరి నియోజవకర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నెమరుగొముల గ్రామంలోని ప్రతి వాడ వాడలో బుధవారం పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన సిసి రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను వెంటనే ప్రారంభించాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అని న్ గ్రామాలకు అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజవకర్గం, జిల్లా, రాష్ట్రం ఇలా అన్ని అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ సుంకరి నాగరాజు, ఎంపిటిసి యర్కల విజయలక్ష్మి పాండురంగంగౌడ్, సర్పంచులు కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, బక్కన బాలమణి రవికుమార్, ఎంపిటిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, పంజాల సతీష్‌గౌడ్ తదితరులున్నారు.

## కార్యకర్తలకు బిఆర్ఎస్ అండ : ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, జూన్ 7 ప్రభాతవార్త



కార యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రహీంఖాన్‌గూడ గ్రామానికి చెందిన బద్దం శేఖర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంకు గురై మరణించాడు. మరణానంతరం బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా కింద మంజూరు అయిన రూ.2 లక్షల చెక్కును ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు అందేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, రైతు కో-ఆర్డనేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, కో-ఆప్షన్ సభ్లుయు ఎండి.అక్బర్, గూడూరు ఎంపిటిసి స్వప్న రాజశేఖర్, బిఆర్‌టిఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగష్, పంజాల రామారావుగౌడ్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జూన్ 7 ప్రభాతవార్త



బీబీనగర్ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన పొట్ట మమత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ద్దరు పిల్లలు, నిరుపేద కుటుంబా నికి చెందిన పిల్లలకు తల్లిదండ్రులు లేరన్న విషయాన్ని తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు పిఆర్.ఫౌండేషన్ సహకారంతో వారి పిల్లలకు అండగా ఉంటానని రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిట్టల అశోక్, పొట్ట నవీన్ కుమార్, వెంపటి సుదర్శన్, దేవరుప్పల శ్రీధర్, పెంచికల సాయిప్రసాద్, పొట్ట వెంకటేశం, పొట్ట మహేష్, ఆకుల సాయికుమార్, వంగూరి ఉపేందర్, పొట్ట రాజు, వినయ్, సాయి, ఉదయ్, శివ, నాని తదితరులున్నారు.

# దమ్ముంటే విద్యా, ఉద్యోగ, ఉపాధిలో జరిగిన ప్రగతి ఉత్సవాలు ఉస్మానియా క్యాంపస్‌లో జరపండి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి

తిప్పర్తి, జూన్ 7, ప్రభాతవార్త:



తిప్పర్తిలో పాశం నరేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రభుత్వ ఉత్సవాలా...? లేక బిఆర్ఎస్ పార్టీ ఉత్సవాల ...? కేవలం కేసిఆర్ వల్లనో టిఆర్ఎస్ పార్టీ వల్లనో తెలంగాణ రాష్ట్రం సిద్దంచలేదు. చావు నోట్లో తలకాయ పెట్టి అమరణ నిరాహార దీక్ష చేపట్టిన కేసిఆర్ ఖమ్మం హాస్పిటల్ నిమ్మరసం సేవించి చేసిన నిర్వాకానికి ఆగ్ర హించిన విద్యార్థులు ఉస్మానియా, కాకతీయ క్యాంపస్‌లలో కేసిఆర్ శవ యాత్రలు నిర్వ హించారు. ఉద్యమకారులు కేసిఆర్‌ను నమ్మలేని పరిస్థితులలో కుందూరు జానారెడ్డి, కోదండ రాంను శరణుజొచ్చిన విషయం మరిచారా? జానారెడ్డి చొరవతో వివిధ రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలతో తెలంగాణ జెఎసి ఏర్పరిచి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. జస్టిస్ శ్రీకృష్ణ కమిటి ఎదుట తెలంగాణ ఏర్పాటు అవశ్యకతను వివరించడానికి ప్రతి రాజకీయ పార్టీ నుండి ప్రతినిధులు హాజరయ్యారు. అటువంటి ప్రతినిధి బృందంలో టిఆర్ఎస్ పార్టీకి కనీసం ప్రాతినిధ్యం లేదు. తెలంగాణ రాష్ట్రం కోసం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు తమ మంత్రి పదవులకు రాజీనామాలు చేశారు. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, మేధా వులు, జర్నలిస్టులు కార్మికులు కర్షకులు, కవులు, కళాకారులు, సబ్బంద వర్గాలు చేసిన ఉద్యమం మరియు వందలాది మంది బలిదానాలను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రసాదించారు. జై తెలంగాణ అన్న వారిని ప్రక్కన పెట్టి, నై తెలంగాణ అన్న వారిని సరసన కూర్చోబెట్టుకొని ఉత్సవాలు జరుపుకోవడం మీకు సిగ్గు లేకున్నాఆచార్య జయశంకర్, కాలోజి, కొండా లక్ష్మన్‌బాపూజి మరియు తెలంగాణ అమరవీరుల ఆత్మలు గోషిస్తుంటాయి. కేసిఆర్ తన చౌకబారు బుద్దితో వ్యవహరించకుండా సోనియా గాంధీ, మీరా కుమార్ మరియు తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన పెద్దలను ఆహ్వానించి ఉత్సవాలు జరిపించి ఉంటే తెలంగాణ ఖ్యాతి మరియు ప్రాముఖ్యత దేశానికి, ప్రపంచానికి వెల్లిడి అయ్యేది అన్నారు.

## ఇంటర్మీడియేట్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

### : అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:



ఈనెల 12 నుంచి 17 వరకు జరగనున్న ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్, ఒకేషనల్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యా లయంలో అధనపు కలెక్టర్ చాంబర్‌లో ఇంటర్మీడియేట్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు,మొత్తము 14,409 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇందులో మొదటి సంవత్సరం 8321 మంది విద్యార్థినీ విద్యార్థులు, రెండవ సంవత్సరం 4362 మంది విద్యార్థిని విద్యార్థలు, ఒకేషనల్ మొదటి సంవత్సరం 1025, రెండవ సంవత్సరం 701 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదే శించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ అధికార ద్రసు నాయక్, ఎగ్జామినేషన్ కమిటి సభ్యులు భాను నాయక్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కై నోటిఫికేషన్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

2023 24 సంవత్సరానికై షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీ సర్కిల్ నందు సివిల్స్ ప్రిలిమినరీ మరియు మేయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్‌కై నోటిఫికేషన్ విడుదల చేసిన స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీధర్ విడుదల చేసినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సల్మాబాను తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు తేది జూన్ 06 నుండి జులై 02 వరకు దరఖాస్తు చేసుకోగలరు. ప్రవేశ పరీక్ష తేది 09.07.2023 రోజు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైద్రాబాద్‌లో ఉన్న రాష్ట్ర స్టడి సర్కిల్ నందు ఈ సంవత్సరం కోచింగ్‌కై 100 మందిని రాతపరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనము వసతితో కూడిన పది నెలల కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

## అక్రమంగా కోతకు తరలిస్తున్న గోవులను పట్టుకున్న బిజెపి పట్టణ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్

నకిరేకల్, జూన్ 7, ప్రభాతవార్త:



అనకాపల్లి నుండి హైద్రాబాద్ పాతబస్తీకి తరలిస్తున్న గోవులు ఉన్న వాహనాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు అప్పజెప్పి అనంతరం వారిపై కేసు నమోదు చేపించడం జరిగింది. అనంతరం గోవులను నల్లగొండ పట్టణంలోని సమర్థ నారాయణ గోశాలకు తరలించాలని పోలీసులకు విన్నపం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సూరపల్లి గోపాల్, సిరిశాల నర్సింహ్మ, తీరందాస్ ప్రకాష్, చిట్టిప్రోలు శివలింగం పాల్గొన్నారు.

## మూడవ రోజు రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్‌లు,పాక్షిక నిర్మాణ గృహాల వేలం

### ఈనెల 10 వరకు భౌతిక వేలం నిర్వహణ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

నార్కట్‌పల్లి మండల యల్లారెడ్డిగూడెం గ్రామంలోని రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ 5వ విడత వేలంలో భాగంగా ఓపెన్ ప్లాట్‌లు, పాక్షిక నిర్మాణ గృహాలకు మూడవ రోజు వేలం నిర్వహించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన భౌతిక వేలంలో 2ఓపెన్ ప్లాట్‌లు, ఐదు పాక్షిక నిర్మాణ గృహాలు భౌతిక వేలం ద్వారా విక్రయించారు. ఈరెండు ఓపెన్ ప్లాట్‌ల ద్వారా ప్రభుత్వానికి రూ. 18లక్షల 36వేలు, ఐదు పాక్షిక నిర్మాణ గృహాల వేలం ద్వారా ఒక కోటి ఒక లక్ష 85వేలు మొత్తం మూడవ రోజు నిర్వహించిన వేలంలో ఒక కోటి 20లక్షల 21వేలు ఆదాయం ప్రభుత్వానికి సమకూరనున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 10వ తేది వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉదయాదిత్య భవన్‌లో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ ఓపెన్‌ప్లాట్‌లకు పాక్షిక నిర్మాణ గృహాలకు భౌతిక వేలం నిర్వహిస్తారు. ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ స్వగృహ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సయ్యద్ షఫియోద్దిన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 7 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంకు చెందిన న్రరి మహేష్(30) ఇంట్లో ఉరివేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వృత్తి రిత్యా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చస్తూ హైద్రాబాద్‌లోని ఎల్‌బి.నగర్‌లో ఉంటున్నాడు. బెట్టింగ్, అప్పుల బాధలతో బాదపడుతూ తన ఇంటోల ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

# సర్కారు బడుల్లో పౌష్టికాహారం ప్రతిరోజు పప్పన్నం..కొత్తగా కిచిడి

## మధ్యాహ్న భోజనంలో మార్పులు

## ఈ యేడాది నుంచి కొత్త మెనూ అమలు

## విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ

*శాలిగౌరారం 07 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరం నుంచి బడుల్లో మెనూ మారనున్నది. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు ఇకపై ప్రతిరోజు పప్పు అందించనున్నారు. కొత్తగా కిచిడిని మెనూలో జత చేశారు. ఇటీవలే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మధ్యాహ్న పథకంలో రోజు విడిచి రోజు పప్పును అందించేవారు. పోషకాహారంలో భాగంగా ఇకపై ప్రతిరోజు పప్పును భోజనంలో వడ్డిస్తారు. సోమవారం కిచిడి, మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ, కోడిగుడ్డు, మంగళవారం రైస్ సాంబార్, మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ, వెజిటేబుల్ కర్రీ, బుధవారం రైస్, ఆకుకూర పప్పు, మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ, కోడిగుడ్డు, గురువారం వెజిటేబుల్ బిర్యాని, మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ, శుక్రవారం రైస్, సాంబార్, మిక్స్‌డ్ కర్రీ, కోడిగుడ్డు, శనివారం రైస్, ఆకుకూర పప్పు, మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీతో కొత్త మెనూను సిద్ధం చేశారు. ప్రతిరోజు విద్యార్థులకు ఏదో ఒక రూపంలో పప్పు ఉండేలా మెనూ సిద్ధం చేశారు. ప్రభుత్వం నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 28.606 బడుల్లోని 25.26 907 మంది విద్యార్థులు లబ్ది పొందనున్నారు.

# భూ వివాదంలో గొడ్డలితో దాడి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



రక్త సంబంధాన్ని మరిచి విచాక్షణారహితంగా గొడ్డళ్లతో దాడి చేసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మానాయకుంటలో చోటుచేసుకుంది. మానాయికుంట గ్రామానికి చెందిన మార్త వీరయ్య, మార్త సైదులు తండ్రి బుచ్చయ్య వీరిద్దరూ అన్నదమ్ములు తలిదండ్రుల వాసత్వంగా వచ్చిన భూమి పంపకాల విషయంలో గొడవపడి మంగళవారం పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకుని బుధవారం భూమి కొలిచి హద్దులు రాళ్లు పాదుకొనే విధంగా మాట్లాడుకున్నారు. కానీ బుధవారం మార్త వీరయ్య అను వ్యక్తి అటు భూమి సాగు చేయటానికి నాగలి కట్టి దున్నుచుండగా అతని తమ్ముడైన సైదులు, తన కొడుకుతో గొడ్డలి తీసుకొని వచ్చి ఆపే ప్రయత్నం చేయగా వీరయ్య కొడుకు, సైదులు కొడుకు మధ్య గొడవ పడుతూ గొడ్డళ్ళతో నరుకున్నారు. పెద్దవాడైన వీరయ్య కుమారుడు ప్రభాస్ తలకు బలమైన గాయం కాగా, చిన్నవాడైన సైదులుకు చేయి తెగి పడ్డది, అతని కొడుకు శేఖర్‌కి వెన్నుపూసపైన, చేయి మనికట్టపైన గొడ్డలి గాట్లు దెబ్బలతో చేయి విరిగినది. సర్వే నెంబరు 682 గల ఈ భూమి మానాయికుంట గ్రామ శివారులో కలదు. సంఘటన జరిగిన వెంటనే ఇద్దరు వర్గాల వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి భువనగిరికి పంపినల్లు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.ఉదయ్‌కిరణ్ తెలిపారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# సాగునీటితో సస్యశ్యామలం

*చండూరు,7జూన్,ప్రభాతవార్త:*




తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చెరువుల పునరుద్దరణ జరిగిందని రైతులకు సాగునీటి కష్టాలు తీరాయని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవరతణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చండూరులో ఏర్పాటు చేసిన సాగునీటి దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. 2014కు ముందు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడకముందు మనుగోడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ,కరెంటు కోతలు ఉండేవన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కరెంటు కోతలు లేకుండా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందజేస్తుందని తెలిపారు. కాకతీయుల కాలంలో చేపట్టిన చెరువులను మిషన్ కాకతీయ ద్వారా ఎన్నో చెరువులను పునరుద్దరణ చేసుకున్నట్లు పేర్కొన్నారు. 2014కు ముందు మునుగోడు ప్రాంతంలోసాగు,త్రాగు నీరు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని,అదేవిదంగా మునుగోడు ప్రాంతం అంటే ఫ్లోరోసిస్ గుర్తొచ్చేదని, కానీ తెలంగాణ ఏర్పడ్డ తరువాత ఫ్లోరోసిస్ నిర్మూలన జరిగిందన్నారు. అభివృద్దిలో ఎంతో ముందున్నామని, ప్రాజెక్టుల నిర్మాణాలతో సాగునీటి సమస్య తీరి సత్ఫలితాలు అందిస్తుందని అన్నారు.సాగు నీటి ప్రాజెక్టుల ద్వారా ప్రగతి సాధించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం చైర్మన్ పల్లె రవి, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటి సభ్యులు కోడి వెంకన్న,ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, మాజి ఎంపిపి తోకల వెంకన్న, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు పాటల వెంకన్న, మార్కెట్ కమిటి చైర్మన్ గుర్రం మాధవి వెంకట్‌రెడ్డి, నియోజకవర్గంలోని వివిద మండలాలల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ

*చింతపల్లి,7జూన్,ప్రభాతవార్త:*



గీత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. చింతపల్లి మండలం మదనాపురం గ్రామానికి చెందిన ముద్దం వెంకటయ్య కల్లు గీత వృతి చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందగా, దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయంగా 25వేల రూపాయలు టాడి కార్పోరేషన్ నుండి ఆర్థిక సహాయాన్ని మృతుడి భార్య పోచమ్మకు బుధవారం రవికుమార్ అందజేశారు.అనంతరం కల్లుగీత కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరుగకుండా నివారించేందకు సేఫ్టీ మోకులు గీత కార్మికులకు అందజేసేవిదంగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కులవృత్తులను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గీత కార్మికులను మరింత అభివృద్ధి పరిచేందుకు నీరా కేంద్రాలలాంటివి ఏర్పాటు చేస్తుందని , గౌడుల అభ్యున్నతికి మద్యం దుకాణాల కేటాయింపుల్లో 15శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రమాదానికి గురై మృతి చెందిన గీత కార్మికులనే ఆదుకునేందుకు గీతన్న భీమా ద్వారా ప్రభుత్వం 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందివ్వడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నదని రవికుమార్ వివరించారు. ఈ సందరర్భంగా బాదేపల్లి పులిరాజు గౌడ్, అక్రంయాదవ్, రవీందర్ గౌడ్,నిరంజన్ గౌడ్, గద్దం శేఖర్‌గౌడ్, అమర్నాథ్ గౌడ్, శ్రీశైలం గౌడ్, మాస బాస్కర్, సుమన్ నాయక్, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే సాగునీటి రంగం అభివృది

*మిర్యాలగూడ క్రైం, జూన్ 7 ప్రభాతవార*






తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే సాగునీటి రంగం అభివృద్ధితో నవశకంగా మారిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాగునీటి దినోత్సవాన్ని మిర్యాలగూడ అర్డీఓ బి.చెన్నయ్య అధ్యక్షతన పట్టణంలోని శ్రీమన్నారాయణఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఅర్ సాగు, తాగునీటిపై ప్రత్యేక శ్రద్ద వహించి అహర్నిశలు కృషితో దిగువన ఉన్న గోదావరి జలాలను ఎగువకు ఎత్తిపోతల పథకాల ద్వారా తరలించే అపర భగీరథుడు అయ్యారన్నారు. గోదావరి నది జలాలను ఎగువ ప్రాంతాలకు తరలించేందుకు గాను వేలాది కోట్ల వ్యయంతో రూపొందించిన కాలేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడం జరిగిందన్నారు. సాగర్ ఎడమకాలువ పరిధిలో 18 పంటలకు నీరు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. దామరచర్ల మండల సమీపంలోని మూసినదిపై కేశావాపురం, కొండ్రపోలు లిఫ్టు స్కీమ్ నిర్మాణం ఎన్ఎస్‌పి అయకట్టు మొత్తం 5875 ఎకరాలకు నీరందిస్తుందని, అందుకు రూ.75కోట్ల 93 లక్షల రూపాయలు అమోదం పొంది పంపుహౌజ్ పైప్‌లైన్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.తెలంగాణ ప్రభుత్వ హయంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో సంక్షేమ అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ నీటి పారుదలశాఖ ఈఈ లక్ష్మణ్‌నాయక్, డిఈ అర్.జనార్ధన్, ఎన్ఎస్‌పి డిఈ బుచ్చిబాబు, ఎఇ సాయిరెడ్డి, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, బాలునాయక్, నందిని రవితేజ, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, జానయ్య, అజ్మీరా దేవిక, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, ఏడుకొండలు, పేలపోలు తిరుపతమ్మ, అన్నభీమోజు నాగార్జునాచారి, చిర మల్లయ్యయాదవ్, పూనాటి లక్ష్మినారాయణ, ఎండి యూసుఫ్, వీరకోటిరెడ్డి, రాములుగౌడ్, బాబయ్య, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు, ముదిరాజ్ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి కోల సైదులుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు కామ్రేడ్ బాలకిషన్ ఆదర్శం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట సీపీఐ సీనియర్ నాయకులు మండల సమితి సభ్యులు బొమ్మ బాలకిషన్ సంతాప కార్యక్రమం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. గత 35 సంవత్సరాలుగా పార్టీ నియమాలకు కట్టుబడి క్రమశిక్షణ కార్యకర్తలుగా పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో బాలకిషన్ పాల్గొనేవారు అని, అలాంటి గొప్ప వ్యక్తి నేటి పార్టీ కార్యకర్తలకు ఆదర్శమని అన్నారు. స్థానిక సమస్యలపైన పార్టీలో కులం కుశంగా చర్చించి కార్యక్రమాలు రూపొందించడంలో కీలకపాత్ర పోషించేవాడని చేనేత కార్మికంలో సుదీర్ఘకాలం పనిచేశాడని, అలాంటి క్రమశిక్షణ గల కార్యకర్త నేడు లేకపోవడం బాధాకరమని, వారికి ప్రగాఢ సంతాపం వారి కుటుంబ సభ్యులు సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూబరి శ్రీదర్, మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, గోరేటి రాములు, పేరబోయిన బంగారి, ఆరె పుష్ప, మహేందర్, రాజు, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు అతలాకుతలం అయిన రెడ్లరేపాక గ్రామం

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో అకస్మికంగా సాయంత్రం 4 గంటల సమయంలో ఈదురు గాలులు వీచడంతో గ్రామం మొత్తం అతలాకుతలం అయ్యింది. వాయుదేవుని ఉగ్రరూపానికి 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన చింతచెట్టు నెలకొరిగి వరికోత మిషన్‌పై పడడంతో మిషన్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. కొమ్ము గంగయ్య, రామిడి మల్లారెడ్డి ఇంటిపై కప్పు రేకులు ఎగిసిపడి సుమారు 300 మీటర్ల దూరంలో పడిపోయాయి, కందుల నర్సింహ ఇల్లు పై కప్పు పూర్తిగా కూలి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యింది, గాడిపల్లి కృష్ణ ఇంటిపై అతిభారి వృక్షం పడి ఇల్లు ధ్వంసం అయ్యింది, గ్రామపంచాయతీ వద్ద 50 సంవత్సరాల పురాతనం నుంచి ఉన్న వేపచెట్టు కూలి నెలకొరిగింది. గ్రామంలో సుమారు 50 విద్యుత్ స్థంబాలు కూలి నెలకొరిగాయి, విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రమాదం జరగలేదు. ఇంత విధ్వంసం జరిగిన ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. వాయుదేవుడికి గ్రామంపై ఇంత కోపం ఎందుకో అని ప్రజలు వేడుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు గ్రామానికి చెరుకొని నష్టం జరిగిన ప్రదేశాలను సందర్శించి నివేదికలు తయారు చేయడం జరిగినట్లు తెలిపారు. గ్రామస్తులు నష్టపోయిన




ప్రతి వారికి నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని వేడుకుంటున్నారు. అదేవిధంగా ఉన్నతంగా బలపడిన వారు వీధిన పడ్డ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.

# నేడు కోదండ రామాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నేరేడుచర్లటౌన్ జూన్ 7 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నూతనంగా సుమారు రూ.2 కోట్లతో నిర్మించనున్న కోదండ రామాలయ నిర్మాణానికి ఈనెల 8న శంకుస్థాపన చేయనున్నట్లు ఆలయ నిర్మాణ కమిటి బుధ వారం తెలిపారు. పట్టణానికి చెందిన కీ .శే.రాచకొండ సీతారామనర్సయ్య కుమారులు 18 కుంటల స్థలాన్ని ఉచితంగా ఇవ్వగా గురువారం ఉదయం 7.44 ని.లకు వేదపండితుల చేత శంకుస్థాపన చేయనున్నట్లు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిలు హాజరుకానున్నట్లు ఆలయ నిర్మాణ కమిటి తెలిపారు.



# నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే మున్సిపల్ చైర్మన్ రాజీనామా చేయాలి

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితంగా మిత్ర, సాయి సోద వెంచర్‌లోని 7032 గజాల అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడం జరిగిందని పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ భారత లవ కుమార్ అన్నారు. బుధవారం పోచంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత లవకుమార్ మాట్లాడుతూ.. పుత్రజయతు వెంచర్ లేఔట్లను మార్పి ట్రై నెంబర్ వేసి సుమారు 24110 గజాల భూమిని అక్రమార్కులు కాజేయాలని చూస్తున్నారని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సబ్ రిజిస్టర్ బీబీ నగర్‌కి రిజిస్ట్రేషన్ చేయవద్దని నోటీసులు ఇవ్వడం జరిగిందని తద్వారా 24110 గజాలు కాంగ్రెస్ పార్టీ కాపాడడం జరిగిందని, ఆ భూమిని కూడా మున్సిపల్ రిజిస్ట్రేషన్ చేసుకొని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీ మిత్ర ఎస్టేట్ వారి పలాడియా ఫేస్ టు లోని నాలుగు ఎకరాల 81 సెంట్ల ఓపెన్ స్పేస్ ఉండగా దానిని అక్రమ వెంచర్ చేసి 23 ప్లాట్లు, ఒక్కొక్కటి 100గజాల ప్లాట్లులు చేసి అక్రమంగా విక్రయించారని, ఈ వెంచర్‌ను రద్దు పరిచి మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. దీనికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. భూ కబ్జా జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని తెలివిన నాయకులు నిజాం బయ టపడిందని, కావున వెంటనే మున్సిపల్ చైర్మన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు. పోచంపల్లి మున్సిపల్ పరిధిలో



ఇంత పెద్ద భూకుంభకోణం జరిగిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇంతవరకు స్పందించలేదని, వారు వెంటనే స్పందించని యెడల వారి పాత్ర కూడా ఉందని భావించాల్సి వస్తుందని, వెంటనే వారు స్పందించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భోగ భానుమతి, మోట రాజు, కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, గునిగంటి రమేష్, కఠ్కూరి పాండురంగ, కుక్క కుమార్, మెరుగు ఏతినందం, నక్కల రామ్‌రెడ్డి, ఇట్ట మోని మహేష్, కృష్ణారెడ్డి, ముప్పిడి శీను, బిజిలి కుమార్ పాల్గొన్నారు.

## ఈనెల 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

### -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూరు పట్టణంలోని సుందరయ్య కాలనీలో బుధవారం వ్యవసాయ కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన రూ.272 ఇవ్వాలని, కూలీలకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం ఈనె 8వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని



జయప్రదం చేయాలని యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, నాయకులు కందుకూరు నరసయ్య, గుండు లక్ష్మి, తీగల సావిత్రి, ఎండి.తహర్, జి.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పండుగలో ప్రజలంతా పాల్గొనాలి

మేళ్ళచెరువు జూన్ 7 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండలస్థాయి కార్యదర్శుల సమావేశంలో ఎంపిడిఓ మహ్మద్ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్య క్రమాలలో భాగంగా 8వ తేది గురువారం రోజు మేళ్ళచెరువు, రామాపురం, కందిబండ, హేమ్లతండాల చెరువుల వద్ద చెరువుల పండగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చెరువు కట్టల మీద అమ్మవారికి పూజలు, గంగమ్మ తల్లికి పూజలు, భోజన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలంతా పాల్గొని చెరువులపండుగను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామపంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇంటర్ చదువుటకు దరఖాస్తులు ఇవ్వాలి

మేళ్ళచెరువు జూన్ 7 ప్రభాతవార్త

స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల ఇంటర్ కళాశాలలో ఇంటర్ చదువుటకు ప్రవేశ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని బుధవారం ప్రాంతీయ సమన్వయ అధికారి, ప్రిన్సిపాల్ జి.మురళి తెలిపారు. ఎంపిసి, బైపిసి చదువుటకు 10వ తరగతి పరీక్ష ఉత్తీర్ణులైన సర్టిఫికెట్లు, ఆధారాలతో ఇంటర్ చదువుటకు దరఖాస్తులు ఇవ్వాలని ప్రిన్సిపల్ కోరారు.

# చెరువుల పండుగను జయప్రదం చేయాలి

మోత్కూరు ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పూడిక తీయించి చెరువులను నింపడం, ఎక్కడ వీలైతే అక్కడ చెక్ డ్యామ్‌లు కట్టి ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి రైతులకు పుష్కలంగా నీళ్లు ఇవ్వడం. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు పేరుతో సంవత్సరానికి ఎకరాంకు రూ.10వేలు సాయం చేసి రైతులకు 24 గంటల ఉచిత కరెంటును ఇస్తూ, రైతులు అకాల మరణం చెందితే రైతు భీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి రూ.5లక్షలు ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ఆసరాగా నిలుస్తున్నారని, రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర రైతన్నలు వ్యవసాయం చేసి నేడు దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరారని, తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా గురువారం మోత్కూరు పెద్ద చెరువు వద్ద చెరువుల పండుగను జయప్రదం చేయవలసిందిగా సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి కోరారు.



# వైభవోపేతంగా ముత్యాలమ్మ ప్రతిష్టా ఉత్సవాలు

మోత్కూరు ప్రభాతవార్త:



మండలంలోని ముషిపట్ల గ్రామంలోని శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి గుట్టపైన గణపతి, సుబ్రమణ్యస్వామి సహిత అయ్యప్పస్వామి, ఆంజనేయ స్వామి, నవ గ్రహ, ధ్వజ స్థంభ ముత్యాలమ్మ ప్రతిష్టా ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ధాన్యాధి వాసం, ఫలాదివాసం, పుష్పాదివాసం, శయాదివాసంలను నిర్వహించారు. గురువారం ఉదయం 8:02 గంటలకు గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, సహిత అయ్యప్పస్వామి, ఆంజనేయ స్వామి, నవగ్రహ, ధ్వజ స్థంభ యంత్ర విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల విజయ నర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ ఋషిపాక లక్ష్మీ మారయ్య, ఉపసర్పంచ్ కేమిడి మల్లేష్, గ్రామస్తులు, భక్తులు పైళ్ల సోమిరెడ్డి, తండ సత్తయ్య, కేమిడి సైదులు, వీరేశం, శేఖర్, చెన్నారెడ్డి, సుదగాని పాండు, ఆరాని శేఖర్, గసగాని నర్సింహ, బాలరాజు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవల్లో అగ్రగామి వాసవి క్లబ్

*నేరేడుచర్లటౌన్ జూన్ 7 ప్రభాతవార్త*

సేవా కార ్యక్రమాలలో వాసవి వనితాక్లబ్‌లు అగ్రగామిగా నిలిచాయని వాసవి క్లబ్ డి స్ట్రిక్ట్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్ల వాసవి, వనితాక్లబ్‌లు చేపట్టిన సేవా కార్యక్రమాలను పరిశీలించి శివాలయంలో రామరక్షణ కంకణాలను పంపిణీ చేసి వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయ లక్ష్మి గొడుగును వీధివ్యాపారికి అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌లు చేస్తున్న సేవా కార్యక్రమాలు అగ్రస్థానంలో నిలిచాయన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం మంచినీరు, మజ్జిగ అందజేయడం అభినందనీయమన్నారు. వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గుండా రమేష్ ఆధ్వర్యంలో నల్లగొండ తులసీనగర్ భక్తాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి పాదాల చెంత పూజలు నిర్వహించి తెచ్చిన పంచలోహ రామరక్షణ కంకణాలను శ్రీరామనామ జపం చేస్తున్న రామ భక్తుల కు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బండారు వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్



పిఆర్‌వో బండారు జ్యోతి, రీజనల్ చైర్మన్ నూనె కిశోర్‌కుమార్, వాసవి వనితాక్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత,వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెటి ్ట సంధ్య, కోశాధికారులు ఈగా భాగ్యలక్ష్మి, పొలిశెట్టి అశోక్, శివాలయ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, వాసవిక్లబ్ సభ్యులు గరిణె రాధిక, సింగిరికొండ ఇందిర, లకుమారపు సువర్ణ, ఊటుకూరి నటరాజ్, సత్యం, పుల్లయ ్య, లక్ష్మమ్మ, వెంపటి లక్ష్మి, భారతమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను జయప్రదం చేయాలి

*నేరేడుచర్లటౌన్ జూన్ 7 ప్రభాతవార్త*

సూర్యపేట జిల్లాలో ఈనెల 8,9,10 తేదీలలో నిర్వహించే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను జయ ప్రదం చేయాలని సూర్యపేట జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పేరబోయిన వీరయ్య కోరారు. బుధవారం ఆయన నేరేడుచర్లలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను మండల అధ్యక్షుడు టి.శ్రీకాంత్‌తో కలిసి ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత ్వం ప్రతి సంవత్సరం ప్రతి జిల్లాలో నాలుగున్నర కోట్ల ఉచిత చేప పిల్లలను విడుదల చేస్తుం దని తెలిపారు. సూర్యపేట జిల్లాలో చేపల ఉత్పత్తి గతంలో కన్న 60శాతం పెరిగిందని, మత ్స ్యకార్మికుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి వాహనాలను అందించడంతోపాటు దళారీ వ్యవస్థ దూరం చేసేందుకు ఉచిత చేప పిల్లల కార్య క్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చేపలు ఆరోగ్యకరమైన ఆహారం అని,మాంసం కృత్తులనుండి దూరమై సంపూర్ణ ఆరోగ్యం కోసం చేపలు విరివిగా తినాలన్నారు. ఈ కార్యక్రమంలో వదిరాజ్ మహాసభ ప్రధాన



కార్యదర్శి పంగా బుచ్చిబాబు, మహాసభ నాయకులు పంగ శ్రీను, అలివేలు, తిక్కల రామారావు, లింగాల ఉప్పలయ ్య, పర్వత వెంకటేశ్వర్లు, చంద్రయ ్య, పోలబోయిన సాంబయ్య, పోలబోయిన గోపి, లింగాల శ్రవణ్, లింగాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి తోడ్పడతా

*నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త*



పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడతానని, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అవసరమైన సహాయసహకారాలను అందించడానికి కృషి చేస్తానని చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ అన్నారు.బుధవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసిన ఆరుగురు విద్యార్థులు తెలంగాణ గురుకల సెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించి సీట్లు పొందిన వారికి ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయి మాట్లాడారు.వాలంటరీ టీచర్లకు 30000 రూపాయలను అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్‌ను ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మనించారు.

## సత్తమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మనోజ్

*నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త*

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన తండ కుమార్ తల్లి తండ సత్తమ్మ దశదిన కర్మకు హాజరయిన చిరుమర్తి చూయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమరి ్త మనోజ్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట స్థానిక యువ నాయకులు తదితరులు ఉన్నారు.



## డిడబ్ల్యూఓ దశాబ్ధి ఉత్సవాలు విజయవంతం చేయాలి: కృష్ణవేణి

*మిర్యాలగూడ రూరల్, జూన్ 7 ప్రభాతవార్త*



మహిళా శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో ఈనెల 13న మిర్యాలగూడలో నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ధి వేడుకలు విజయవంతం చేయాలని డిడబ్ల్యూఓ కృష్ణవేణి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ అర్బన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్‌హాల్‌లో జరిగే వేడుకల్లో ఇటీవల టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారి చేతి వృత్తులు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. బ్యూటిషియన్ కోర్సులు పూర్తి చేసిన మహిలు యువతులు, అంగన్‌వాడీలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అమె వెంట సిడిపిఓ మమతలున్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు:

*కొండమల్లేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త*



ఎవరైనా సరే అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మహేందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం దొనియాల మాజీ ఉపసర్పంచ్ వరికుప్పల వెంకటయ్య ఆధ్వర్యంలో దొనియాల గ్రామంలోని సర్వే నంబర్ 33లో 4.39 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు ఆపాలంటూ ఎంఆర్ఓ మహేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ వెంటనే స్పందించి ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, సిబ్బందితో అక్రమ నిర్మాణాలను తొలగించారు. వినతిపత్రం అందజేసినవారు దాసరి యాదగిరి, తాళ్ల సురేష్, ఎలిమినేటి రాములు, బోడ నాగార్జున, గుణమోని మల్లేష్; దాసరి సైదులు తదితరులున్నారు.

# మద్దతుధర పెంపుపై హర్షం

*నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త*

ఖరీఫ్ సీజన్‌లో పండిన పంటలకు మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచడంపట్ల మాజి ఎంపిటిసి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య హర్షం వ్యక్తం చేశారు.పెసర్లపై పది శాతం, వరి పంటలకు ఏడు శాతం పెంచడం అన్నదాతలకు కొద్దిగా ఊరట కలిగిస్తుందని బుధవారం ఆయన విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## అన్నీతానై అండగా నిలుస్తున్న రమేశ్ గౌడ్

*నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త*



తల్లిదండ్రులను కోల్పోయి తాత దగ్గర ఉంటూ విద్యను అభ్యసిస్తూ ఉన్నత చదువులు చదవాలని కోరుతూ కఠినంగా పరిశ్రమిస్తున్న మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సత్తయ్య మనవడు ఓరుగంటి మణికి అన్నీ తానై అన్నగా అండగుండి చూసుకుంటున్నారు యువనేత మాదగోని రమేశ్ గౌడ్.ఇటీవలి నిర్వహించిన గురుకుల అర్హత పరీక్ష దరఖాస్తు నుండి నేడు గురుకులంలో చేరడం వరకు అన్నతానై చూసుకున్నారు.బుధవారం గురుకుల పాటశాలలో సంబంధిత ధృవపత్రాలను అందజేసి మణిని గురుకుల ంలో చేర్పించారు.మణి ఉన్నత విద్యకు కూడా అండగా ఉంటానని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ యువకులు వాడపల్లి నవీన్, తదితరులు పాల్గొయన్నారు.

## అంగన్వాడీలో చిన్నారులకు ఆటపాటలతో విద్య

*మాడ్గులపల్లి, జూన్ 7 ప్రభాతవార్త*



అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించడం జరుపుతుందని ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు అగామోత్కూరు సెక్టార్ సూపర్‌వైజర్ రజిని అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు దేవతలబావిగూడెం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారుతి వెంకటరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల నుంచి ఆరుఏళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేరి ్పంచాలని కోరారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్య, పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుర్రం విజయభాస్కర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు వడ్డే సరిత, చింతమల్ల వెంకటమ్మతోపాటు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

*చండూరు,7జూన్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్ కేంద్రంలోని హైద్రాబాద్‌రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభిమానులు , కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులు,వివద హోదాలలో ఉన్న నాయకులు హాజరుకావాలని ఆయన అన్నారు.

# కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం

తుంగతుర్తి 07 (ప్రభాతవార్త)

కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం ఎస్సారెస్పీ 71 డిబిఎం వద్ద గోదావరి తల్లికి పూలు చల్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఈ ప్రాంతాన్ని ఏడారిగా చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కృషితో ఎస్సారెస్పీ కాల్వల్లో కాళేశ్వరం గోదావరి జలాలతో కళకళలాడుతున్నాయని అన్నారు. గతంలో ఈ ప్రాంతంలో పంటలు పండించాలంటే రైతులు నానా ఇబ్బందులు పడేవారని నేడు కాళేశ్వరం జలాలతో రెండు పంటలకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మనమంతా



బిఆర్ఎస్ పార్టీకి, కెసిఆర్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరబోయిన రమేష్, ముత్తిలింగం, యాదగిరి, ఉప్పలయ్య, సాగర్, వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

నూతనకల్ 07 (ప్రభాతవార్త)



ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని తాళ్లసింగారంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన తండు యాదగిరిగౌడ్ తాను సాగు చేసిన 6 ఎకరాల వరిలో లభించిన గడ్డిని వ్యవసాయ బావి వద్ద వాము పెట్టగా ప్రమాదవశాత్తు సుమారు 100 మోపుల గడ్డితో పాటు పివిసి పైపులు మెత్తటి పైపు సహా పూర్తిగా దగ్ధమై దాదాపు రూ.90 వేలు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. సంబంధిత అధికారులు పరిశీలించి ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తుంగతుర్తి 07 (ప్రభాతవార్త)

నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన లక్ష జన హారతి కార్యక్రమానికి వచ్చిన వారికి మాత్రమే ఉపాధిహామీ పనిలో హాజరు వేస్తామని కూలీలను కార్యక్రమానికి తరలిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను పార్టీ కార్యకర్తలుగా బిఆర్ఎస్ పార్టీ ఉపయోగించుకుంటుందని ప్రభుత్వ నిధులతో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించుకుంటున్నారని అన్నారు. ప్రచారం నిర్వహించుకోవడం కోసం రైతులకు అవసరం లేని సమయంలో నీటిని విడుదల చేసి నీటిని వృధా చేశారని అన్నారు. ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని గత 20 రోజుల నుంచి రైతులు అమ్మిన ధాన్యానికి డబ్బులు ఇవ్వలేని ప్రభుత్వం హంగు ఆర్భాటాల కోసం రూ.200 కోట్లు వృధా చేయడం అవివేకమన్నారు. తెలంగాణ ఏర్పడక ముందే వచ్చిన గోదావరి నీటిని మేమే తీసుకవచ్చామని చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు. మేమే నీళ్లు తెప్పించినాం అని ప్రజలను నమ్మించే కార్యక్రమమే గోదావరి లక్ష హారతి కార్యక్రమం అన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు గాజుల మహేందర్, నాయకులు కత్తుల నరేష్, నాగరాజు, మధు,



లక్ష్మణ్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కుమార్ నాయక్‌ను పరామర్శించిన వడ్త్య

చందంపేట,7జూన్,(ప్రభాతవార్త):



చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి నేనావత్ కుమార్‌నాయక్ ఇటీవల ప్రమాదానికి గురై దేవరకొండ పట్టణంలోని రాములు నాయక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. బుధవారం వడ్త్య దేవేందర్ నాయక్ దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపిపి జాను యాదవ్, యువజన నాయకులు మహేష్‌తో కలిసి కుమార్‌నాయక్‌ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యఖర్చుల నిమిత్తం తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి కుమార్‌నాయక్ త్వరగా కోలుకోవాలని, సూచిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

త్రిపురారం,7జూన్,(ప్రభాతవార్త):

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బడాయిగడ్డకు చెందిన దనావత్ బుజ్జి(45) ఈనెల 5న తన కుమారుడితో కలిసి మోటార్‌సైకిల్‌పై పెద్దపూర మండలం పర్వేదుల గ్రామానికి వెళుతుండగా అంజన్నపల్లి గ్రామ శివారుల మోటార్‌సైకిల్‌కు సడన్ బ్రేక్ వేయగా కిందపడిన బుజ్జి తీవ్ర గాయాలపాలైనట్లు తెలిపారు. బాధితురాలిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 6న రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి, భర్త, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు



ఉన్నారు. మృతురాలి భర్త సైదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సత్తు రామయ్య తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేద్దాం


త్రిపురారం,7జూన్,(ప్రభాతవార్త):



పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్యను బోధించే సుశిక్షితులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేద్దామని సర్పంచ్ నామ రాజు అన్నారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం చెన్నైపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో చెన్నాయిపాలెం, లావుడితండా గ్రామాలలో ఉపాధ్యాయులతో కలిసి ప్రైవేట్ పాఠశాలలు వద్దు-ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫాం ఉచిత నోట్‌పుస్తకాలను అందిస్తారని ఉన్నత విద్య కొరకు ఇతర ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన అవకాశాలు కలిగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొనకంచి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సైదానాయక్, దశరథనాయక్, దుర్గా మల్లేశ్వరి, అంజమ్మ, మాక్లా నాయక్, సుజాత, అంగన్వాడి టీచర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# నూతన వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

చింతపల్లి,7జూన్,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామంలో బుధవారం కేతావత్ వశ్యనాయక్ కుమార్తె వివాహ వేడుకకు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కేతావత్ బంగారి జగన్‌నాయక్, కుంభం శ్రీశైలం గౌడ్, శత్రునాయక్, బాదేపల్లి పులిరాజు గౌడ్, నర్సింహ్మా, మోతిలాల్, హరినాయక్, కిరణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీకి రండి..ఆరోగ్యంగా ఉండండి

వేములపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరూ తమ రెండున్నర ఏళ్ల చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి కేంద్రంలో అందించే పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని శెట్టిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రం టీచర్లు ఎన్.సుభద్ర, పి.యాదమ్మలు అన్నారు. బుధవారం ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి సెక్టార్‌లోని శెట్టిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని ఇటిక్యాల-2 అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి దివ్యరూప, నక్క సోమమ్మ, ధనమ్మ, భవాని, నాగమణి, స్వర్ణలత, మట్టయ్య, యలమందాచారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, జూన్ 7:

సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి బీడు బారిన తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హాలియాలోని ఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సాగునీటి దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ సమైఖ్య రాష్ట్రంలో తెలంగాణ సాగునీటి రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, 2014లో స్వరాష్ట్రం సిద్దించిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం నిర్మించని విధంగా అతిపెద్ద కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటరన్నారు. మండు వేసవిలో కూడా చెరువుల్లో, ప్రాజెక్టుల్లో నీళలన ముత్తడి దూకుతున్నాయన్నారు. నెల్లికల్లు లిఫ్ట్ నిర్మాణం పేరుతో జానారెడ్డి 20 ఏళ్ల పాటు గిరిజనులతో ఓట్లు వేయించుకున్నారే కానీ నెల్లికల్లు లిఫ్ట్ నిర్మాణం చేపట్టడంలో విఫలమయ్యారన్నారు. కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్రనాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, బొల్లం రవి, ఉర్లగొండ వెంకటయ్య, భార్గవి, శ్రీనివాస్‌రెడ్డి, పిడిగం నాగయ్య, చాపల సైదులు, అన్వరుద్దీన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు ఈఈ కరుణాకర్, డీఈలు సీతారాం, కేశవ్ వేణు, వెంకటేష్, ఏఈఈలు వేణుగోపాల్, నరేష్, ఆయేషా, రవి, శ్రవణ్, జగపతి, ప్రవీణ్, తహసీల్దార్ మంగా, ఎంపీడీవోలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య

కట్టంగూర్, జూన్ 7 ప్రభాతవార్త

అప్పులబాధలకు తాళలేక రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కట్టంగూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆవాసప్రాంతమైన మిరసాహెబ్‌గూడెంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి కట్టంగూర్ సబ్‌ఇన్‌స్పెక్టర్ డి.రాజు అందించిన వివరాల ప్రకారం మిరసాహెబ్‌గూడెంనకు చెందిన పర్నె నర్సిరెడ్డి(48) తనకు ఉన్న ఐదు ఎకరాల వ్యవసాయంతోపాటు మరో పది ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. వ్యవసాయంలో నష్టంరావడంతోపాటు అప్పుల బాధలు పెరిగిపోవడంతో మనస్థాపానికి గురైన నర్సిరెడ్డి మంగళవారం రాత్రి పత్తిచేలకు కొట్టే క్రిమిసంహారక మందును సేవించాడు. ఇది గమనించిన కుటుంబికులు హుటాహుటీన నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 12.30గంటల ప్రాంతంలో మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు మృతుని భార్య పరమేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.



# నేడు ఊరూరా చెరువుల పండుగ

డిండి, జూన్ 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మధ్యాహ్నం 3గంటలకు ఊరూర చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిండి మత్స్య సహకార సంఘం చైర్మన్, బిఆర్ఎస్ మండల నాయకులు మేకల కాశన్న, డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్నలు తెలిపారు. ఈమేరకు బుధవారం వారు వివరాలను వెల్లడిస్తూ ఈ కార్యక్రమానికి మత్స్య సహకారం సంఘం కార్యవర్గం, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, యువతీ,యువకులు పెద్దఎత్తున హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా చెరువు కట్టపై తోరణాలు,ముగ్గులు, విద్యుత్ కాంతులతో అలంకరణ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మహిళలచే భోనాలు,బతుకమ్మలతోపాటు మత్స్యకారుల చేపల వలలు ప్రదర్శన ఉంటుందన్నారు. కట్టమైసమ్మ వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి చెరువుకట్టపై సహపంక్తి భోజనాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి పెద్దఎత్తున హాజరుకావాల్సిందిగా మేకల సాయమ్మకాశన్నలు విజ్ఞప్తి చేశారు



# వైభవంగా బీరన్న కమరావతి కళ్యాణ మహోత్సవం

ఎలిగేడు,ప్రభాతవార్త :

గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరన్న కమరావతి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒగ్గు పూజారుల మంత్రోచ్ఛలల మధ్య శ్రీ బీరన్న కమరావతిలకు కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కుల్ని చెల్లించుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై శ్రీ బీరన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి ఎంపీపీ రమాదేవి,వైస్ ఎంపీపీ రమేష్,ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ వేణుగోపాలరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముక్కారెడ్డిలు కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణలు వేరువేరుగా శ్రీ బీరన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు వేల్పుల గట్టయ్య, సతీష్,దండ వెంకటేశ్వర్లు,శ్రీనివాస్‌గౌడ్,సాయినాథ్,జెట్టి సతీష్‌లు పాల్గొన్నారు.



## మల్లమ్మ కుటుంబానికి నవభారత్ యూత్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట గ్రామంలో రాంగళ్ళ మల్లమ్మ మృతి చెందగా ఆ కుటుంబానికి నవభారత్ యూత్ అసోసియేషన్ తరపున బుధవారం రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## నేడు కురుమర్తికి ఎమ్మెల్యే చిరుమర్తి రాక

కట్టంగూర్, జూన్ 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని కురుమర్తి గ్రామంలో నిర్వహించే ఊరూర చెరువుల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరుకానున్నట్లు కట్టంగూర్ ఎంపిడిఓ పోరెండ్ల సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాల్సిందిగా కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

హాలియా, ప్రభాతవార్త, జూన్ 7:



అనుముల మండలం యాచారం గ్రామ పచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తుర్క అచ్చమ్మ మనవరాలు అలేఖ్య వేణుమనోహర్‌ల వివాహ మహోత్సవం మిర్యాలగూడలోని ఏమూరి గార్డెన్స్‌లో నిర్వహించగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, నిమ్మల ఉపేందర్‌రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, మల్లేష్‌యాదవ్, కట్టెబోయిన సత్యయ్యయాదవ్, చాంద్‌పాషా, కట్టెబోయిన సైదులు, శేఖర్, ఎండీ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా జీవిస్తారని గ్రామసర్పంచ్ నర్మెట వసంతవీరయ్య, సిడిపిఓ సబిత అన్నారు. బుధవారం మండలంలోని పచ్చునూర్ గ్రామంలో సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నర్మెట వసంత, కరీంనగర్ రూరల్ సిడిపిఓ సబిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యసేవ అందిస్తుందన్నారు. అనంతరం అక్షరాభ్యాసం, సామూహిక శ్రీమంతాలు, అంగన్వాడీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ గోపు మధుసూదనారెడ్డి, ఉపసర్పంచ్ వేణు, పంచాయితీ కార్యదర్శి అమృతవర్షిని, వార్డు సభ్యులు సదానందం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అరుణ, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడ్డబిడ్డకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

మోత్కూరు ప్రభాతవార్త:
ఎంతో మంది పేదల కష్టాల్లో భాగం పంచుకునే ఎమ్మెల్యే కిషోర్ కుమార్ మరోసారి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. మోత్కూర్ మున్సిపాలిటికి చెందిన దినసరి కూలి, రెక్కాడితే కాని డొక్కాడని స్థితిలో పేదరికాన్ని అనుభవిస్తున్న మొదెల్ల నర్సింహ కూతురు మౌనిక వివాహానికి రూ.25వేలను వంతు సహాయంగా అందించి ఆశీర్వదించారు. మొదెల్ల నర్సింహ ఆర్థిక పరిస్థితిని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి రూ.25వేలను పెళ్లి కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మర్రి అనిల్‌కుమార్, మహిళా నేతుల దబ్బెటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతిలు ఉన్నారు. కాగా ఎమ్మెల్యేపై వచ్చి అబద్దాలు ప్రచారం చేయడంలో ముందు ఉండే ప్రతిపక్షం నాయకులకు



ఇటువంటి కార్యక్రమాలు వారి కటింకి కనిపించవా అని నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు.

# కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మండలంలోని మల్లాపురం గ్రామంలో కనకదుర్గే భవన కార్మిక సంఘం ఎన్నిక జరిగింది. కార్మిక సంఘ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో దుద్దులు రాజు గౌడ్, అధ్యక్షుడిగా ఉపాధ్యక్షులు బరిగే ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా పిట్టల నరసింహులు, సహాయ కార్యదర్శిగా పిట్టల కరుణాకర్, కోశాధికారిగా పుచ్చుల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా పిట్టల జహంగీర్, ఆరే వెంకటేశం, మంద కర్ణాకర్, చింతల కుమార్; బత్తెపు పాండుని ఎన్నుకోవడం జరిగింది.

# యాదాద్రిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
రాచకొండ కమీషనరేట్ యాదాద్రి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం మద్యం సేవించి వాహనం నడుపుతూ యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 109 మంది వ్యక్తులను మంగళవారం, బుధవారం జరిగిన లోక్ అదాలత్‌లో ఆలేరు జేఎఫ్‌సీఎం కోర్టు జరిమానాలు విధించడం జరిగింది. 109 మంది మొత్తం జరిమానా రూ.2,18,000 అని, వీటిలో టూ వీలర్స్ 47, త్రి వీలర్స్ 6, ఫోర్ వీలర్స్ 56 ఉన్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినప్పుడు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని, వారి అనుచరులను ఉద్దేశించి డ్రంక్



అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించడం జరిగింది.

# పొట్టిమర్రి వద్ద కొనసాగుతున్న దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:
మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వ పరిపాలన దిశగా పరిపసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ బుధవారం 302వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజలా సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు గణపురం నర్సింహులు, చల్లురిచిన్న పోచయ్య, గంధమల్ల వెంకటేశం, కలకుట్ల కొమురయ్య, కటకం నగేష్, కటకం శివ, గుండు ఐలాయ్య, మార్కా నారాయణ, కొండం నర్సింహులు, కలకుంట్ల వెంకటేశం, కటకం ప్రశాంత్, కటకం గణేష్, బూరెల శ్రీనివాస్, సాధు నవీన్, బొమ్మ నరేశ్, లెల్లెపటి పాపిరెడ్డి, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండలం ఏర్పాటె లక్ష్యంగా దీక్షలో అన్ని గ్రామాలలో జెఏసి నాయకులు పాల్గొన్నారు.

# గుండె నిండుగా సాగునీటి పండగా

తిమ్మాపూర్,ప్రభాత వార్త:
తెలంగాణలో ప్రస్తుతం చెరువులు,కుంటలు,వాగులు,వంకలు,కాలువలు అన్ని మండు వేసవిలో కూడా జలకలతో కళకళాడుతున్నాయని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ ,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అల్గునూర్‌లో సాగు నీటిపండుగా బుధవారం నిర్వహించారు.ఏస్వా రెడ్డీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రసమయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఒకప్పుడు తెలంగాణలో ఎటు చూసిన ఎడారిలానే కనిపించేదన్నారు.ఇప్పుడు అంతటా పచ్చదనంతో కళకళడుతుందని పేర్కొన్నారు.ఇదంతా స్వరాష్ట్ర సాధనతో,ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో సాధ్యమైందని పేర్కొన్నారు.అపరభగీరథుడు,ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో తెలంగాణలో సాగునీటి దినోత్సవాన్ని పండుగలా జరుపుకుంటున్నామన్నారు. సాగునీటి దినోత్సవాన్ని నిర్వహిస్తామని కలలో కూడా అనుకోలేదని,తెలంగాణ రాష్ట్రం కోరుకున్నదే నీళ్ళు నిధులు,ఉద్యోగాల కోసమని తెలిపారు.తొమ్మిదేళ్లలోనే ప్రపంచం ఆశ్చర్యపోయేలా తెలంగాణ రాష్ట్రన్నే ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు.ఒకప్పుడు మన నుండి వెళ్లే గలగల గోదావరి పారుతుండగా పచ్చని పంటలు ఉన్నాయని పిల్లలు ప్రశ్నిస్తే ఏమి చెప్పలేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.తెలంగాణ వస్తే కరెంట్ ఉండదని చేసిన సంఘటనలను గుర్తు చేశారు.తలాపునపారుతున్నగోదావరి మా చేను చెలకలు ఎండిన ఎడారి అని సామెత ఉందన్నారు.కాళేశ్వరం

# బాధిత కుటుంబానికి పల్లూరు ఉపేందర్ గుప్త చేయూత

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేటకు చెందిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్థం చిన్న కుమారుడు ఎస్.వి.గ్రూప్ బిల్డర్స్ ఎండి హైదరాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పుల్లూరు ఉపేందర్ గుప్త రాజాపేటకు చెందిన రాంగళ్ల మల్లమ్మ మరణించగా కుటుంబానికి బుధవారం భోజన వసతి కల్పించాడు. కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉపేందర్ గుప్తను పలువురు అభినందించారు.



# పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:
మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తూటి లింగయ్య కుటుంబానికి ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ గోనె కృష్ణ, బర్ల లచ్చయ్య, బూత్ అధ్యక్షులు కొన్ని రాజు, ప్రధాన కార్యదర్శి పల్లపు ప్రసాదు, డొంకిన ప్రభాకర్, తాళ్ల వెంకట్, శ్యామల బాలకృష్ణ, ముత్యాల మధు, గోధుమ కుంట మచ్చేందర్, బుద్ధి రాజశేఖర్, తూటి సత్తయ్య, పోతరాజు మహేష్,



తూటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని దత్తయపల్లి గ్రామానికి చెందిన ధ్యానబోయిన ఉపేందర్ కుమార్తె ఉష ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి మాధవరం నాగరాజు జ్ఞాపకార్థంగా 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి మాధవరం విష్ణు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధ్యానబోయిన మల్లేష్, ధ్యానబోయిన వెంకటేష్, పిట్టల శ్రీనివాస్, కొడారి రామస్వామి, గుంటి ఆంజనేయులు, గుర్రాల రాములు, మంత్రి సాయి, నల్ల రవి, నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట గ్రామంలో రాంగాళ్ల మల్లమ్మ మృతి చెందగా కుటుంబానికి బుధవారం జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కా ర్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఊట్కూరి అశోక్, చిగుళ్ల బిరయ్య, సంగం మధు, సంగం వేణుగోపాల్, శ్రీను, కోయ ఉపేందర్, కోయ మధు, పేదోళ్ల కార్తిక్, రంగాల్ల శ్రీను, పేదోళ్ల ప్రభాకర్, జాన్, కనుకెయ్య, లక్ష్మన్, మహేష్, రమేష్, రాజు, ఆంజనేయులు, నాగార్జున, యాకుబ్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసరణ కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అన్న ప్రాసరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరునెలలు నిండిన పిల్లలకు అనుబంధ పోషక ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సులోచన, ఏఎన్ఎం సంధ్య, ఆశావర్కర్లు అంబిక, మంగ, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన సిపిఐ నాయకులు

- ప్రజా గర్జనకు ప్రజలు వేలాదిగా తరలి రావాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు




**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో సిపిఐ నాయకులు బుధవారం ప్రజా గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సిపిఐ రాష్ట్ర కమిటీ లక్ష మందితో ప్రజా గర్జన సభను తలపెట్టిందన్నారు. ఈ ప్రజా గర్జనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం జరుగు తుందని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు అధ్యక్షతన జరుగుతున్న ఈ సభకు సిపిఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాజా, అఖిల భారత కార్యదర్శులు కె.నారాయణ, అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. కొత్తగూడెంలో జరుగుతున్న ముగింపు సభకు ప్రజలు నలుమూలల నుండి వేలాదిగా తరలి రావాలని కోరారు. తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు. పరిశ్రమలను, ఫ్యాక్టరీలను ప్రైవేటుపరం చేస్తూ బిజెపి దేశాన్ని నాశనం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికొక ఉద్యోగం, నీళ్లు, నిధులు, నియామకాలు పేరున అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్నారని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ధరణి వ్యవస్థను తీసుకువచ్చి లక్షలాది భూములను ప్రభుత్వం తమ గుప్పిట్లో పెట్టుకుందని, 8 లక్షల మంది రైతులు ధరణి మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతుబంధు భూస్వామ్య బంధుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మండల కార్యదర్శి మంచి కట్ల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సోమ నాగరాజు, రాజేందర్, మల్లయ్య, బాలరాజు, శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల బహిష్కరణకు గంగపుత్రుల పిలుపు

మత్స్యసహకార సంఘం చైర్మన్ పదవిపై రగడ

మొదటి సారిగా ముదిరాజ్ కులస్తులకు కట్టబెట్టారని అగ్రహం

గంగపుత్ర జాతికి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందని అవేదన

ఈ నెల 8 న చీకటి రోజుగా ప్రకటించిన గంగ పుత్రులు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:**
రాష్ట్ర మత్స్యసహకార సంఘం చైర్మన్ పదవి మొదటి సారిగా ముదిరాజ్ కులస్తులకు ప్రభుత్వం కట్టబెట్టారని గంగపుత్ర జాతికి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందని గంగపుత్రులు గురువారం నిర్వహించే దశాబ్ది ఉత్సవాల బహిష్కరణకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో రాష్ట్ర మత్స్య సహకార సంఘం 1964 లో ఏర్పాడ్డ నాటినుండి ఇప్పటి వరకు చైర్మన్ పదవి గంగ పుత్రుల మాత్రమే కొనసాగుతున్నారు. కాగా మొట్ట మొదటి సారి ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మత్స్యసహకార సంఘం చైర్మన్ పదవి ముదిరాజ్ కులస్తులకు కట్టబెట్టడంతో గంగ పుత్రులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని గంగ పుత్రులతో పాటు గల్ఫ్ దేశాలలో ఉన్న గంగపుత్రులు వ్యతి రేకిస్తున్నారు. ఈ నెల 8 న చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేరువులు, కుంటల వద్ద సంబురాలు, బోజనాలు చేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా ఇట్టి కార్యక్రమాన్ని గంగపుత్రులు బహిష్కరిచాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా ప్రభుత్వం గంగపుత్రులకు తీవ్ర ద్రోహం చేసిం దని ఈ నెల 8న చీకటి రోజుగా ప్రకటిస్తున్నామని జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ మత్స్యసహకార సంఘం అధ్యక్షులు బాద దేవ రాజు పిలుపునిచ్చారు. అంతే కాకుండా లక్ష్మీ పూర్ గంగమ్మ దేవాలయం ఏదుట నిరసన తెలిపారు. దీంతో గురువారం నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న గంగపుత్ర నాయకులు, సంఘం అధ్యక్షులు సందిగ్దంలో ఉన్నారు. కాగా పార్టీ కన్న కుల సంఘం ఎక్కువని, కుల వృత్తులు, కుల సంఘంకు మా మద్దతు ఉంటుందని లేకపోతే గంగపుత్ర కుల కుల వృత్తికి భవిష్యత్ తరాల గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందని కొందరు బిఆర్ఎస్ నాయకులు వాపోతున్నారు. ప్రభుత్వం వేంటనే రాష్ట్ర మత్స్యసహకార సంఘం చైర్మన్ పదవిలో వెంటనే గంగపుత్రుల నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని గంగపుత్రులు పేర్కొంటున్నారు.

# పైప్‌లైన్ పనులు ప్రారంభం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



మండలంలోని బామ్లా నాయక్ తండా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు బుధవారం ప్రారంభం అయ్యాయి. గత మూడు రోజుల క్రితం సర్పంచ్ రాజు నాయక్ మంచినీటి సమస్య పరిష్కరించాలంటూ ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు అసంపూర్తిగా గత కొన్ని సంవత్సరాల నుంచి ఉన్నాయని, దీంతో గ్రామస్తులు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ పాలక వర్గంతో కలిసి వాటర్ ట్యాంక్ ఎక్కారు. దీనికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు రెండు రోజుల్లో వచ్చి మంచి నీటి పైప్‌లైన్ కనెక్షన్ ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు బుధవారం పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మంచినీటి సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులకు ఎట్టకేలకు పైప్‌లైన్ పునరుద్దరణ పనులు ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ రాజు నాయక్ చొరవతో గ్రామ మంచినీటి సమస్య పరిష్కారం కావడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అవార్డు పొందిన కార్మికులను సన్మానించుకోవడం మంచి పరిణామం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి ఇటీవల ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభావంతులకు అవార్డులు అందజేశారు. సింగరేణి తరుపున శ్రమశక్తి అవార్డు గ్రహీత చల్లా రవీందర్ రెడ్డి, ఉత్తమ ఆఫీసర్‌గా కృష్ణమూర్తి, ఉత్తమ ఆపరేటర్‌గా కొత్త రమేష్‌లను రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఎంపిక చేసి అవార్డులు అందజేశారు. అవార్డులు పొందిన కార్మికులను సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 కార్మికులు సన్మానించారు. ముఖ్య అతిథిగా టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఓసిపి 3 మెనేజర్ భరత్ కుమార్ హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు పొందిన కార్మికులను సన్మానించుకోవడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో ఆకుల రాజయ్య, ఎలుకపల్లి సదయ్య, కూర తిరుపతి, రవీందర్, మహ్మద్ గని, కల్లూరు రాజయ్య, కమలాకర్, సోగాల రవీందర్, సదానందం, కుమార స్వామి, అధికారులు, షిఫ్ట్ ఇన్‌ఛార్జి లక్ష్మణ్ రావు, రమేష్, సంపత్, అన్ని విభాగాల అదికారులు పాల్గొన్నారు.



# ఘనంగా జువ్వాడి నర్సింగరావు

## వివాహా వార్షికోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు-రజిని వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చిటిమెల రంజిత్‌గుప్తాలు పట్టణంలోని నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంబెరి సత్యనారాయణ, వాసం అజయ్, శశి తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి దినోత్సవంకు వ్యతిరేకంగా నిరసన

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని కలిగోట గ్రామంలోని సూరమ్మ ప్రాజెక్ట్ తలపెట్టిన సాగునీటి దినోత్సవానికి వ్యతిరేకంగా మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10సంవత్సరాలు గడవకముందే దశాబ్ద ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. సూరమ్మ ప్రాజెక్ట్ పేరు చెప్పి దండుకోవడం తప్ప చేసింది ఏమిలేదన్నారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు రూ. 10వేలు నష్టపరిహారం స్వామని తెలిపి ఏ ఒక్క రైతుకు 3నెలలు గడుస్తున్నా ఇప్పటికి అందించలేపోయిందనా న్నారు. రైతు కండ్లలో నీరు వస్తుంటే బీఆర్ఎస్ నాయకుల కండ్లలో ఆనందోత్సవాల్లో ఎలా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, కలిగోట ఉప సర్పంచ్ మార్కం రాజేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు లావుద్య రాజేష్, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, ముద్దరకోల అనీల్, జవ్వాజి రవి, తోకల దేవన్న, మునుగంటి గంగన్న, లావుద్య గోవింద్‌నాయక్, అంబటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పీటీసీ భూమయ్య

## జన్మదిన వేడుకలు

**కథలాపూర్, ప్రభాతవార్త**



కథలాపూర్ మండల జడ్పీటీసీ సభ్యులు నాగం భూమయ్య జన్మదిన వేడుకలను జడ్పీ చైర్మెన్ దావ వసంత ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. భూ మయ్య బర్త్‌డే కేక్‌కట్ చేయగా జడ్పీచైర్మెన్ వసంత స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు భారీగా తరలివచ్చి గజమాలతో సత్కరించి టపాసులు, కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రిదే

**-సాగునీటి రంగంలో అభివృద్ధితో తెలంగా జలకళలాడుతుంది ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి -కలెక్టర్ పమేలా సత్పత్తి**



**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రపంచంలోనే ఎత్తైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రిదేదని, సాగునీటి రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు భువనగిరి పట్టణంలోని వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ సాగునీటి ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భువనగిరి శాసనసభ్యులతో పాటు జిల్లా







కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ .. సాగునీరు రంగంపై ఇంత గొప్ప కార్యక్రమాలను నిర్వహించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. 2014 ముందు సాగునీటికి, త్రాగునీటికి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని, తెలంగాణ రాష్ట్రం వస్తే ఎలా ఉండాలనే ప్రణాళికతో తెలంగాణ బాగు కోసం, రైతాంగాన్ని కులవృత్తులను ఎలా కాపాడాలి అనే ఆలోచనలతో తపించిన నాయకుడు మన ముఖ్యమంత్రి అని అన్నారు. తెలంగాణ అన్ని రంగాలలో మొదటిగా ఉందంటే ఒక ప్రణాళికబద్ధంగా ముందు కరెంటు కష్టాలు, అనంతరం సాగునీటి సమస్యల నివారణ కోసం కార్యాచరణను పకడ్బందీగా అమలు చేశారని, మిషన్ కాకతీయ చేపట్టి చెరువులలో పూడికలు తొలగించి చెరువులు మిషన్ కాకతీయ చాలా సక్సెస్ కార్యక్రమమని, ఈ రోజు ఎండాకాలంలో కూడా చెరువులు లోతుగా నీళ్ళతో ఉన్నాయంటే ఆయన చేపట్టిన మిషన్ కాకతీయ ముందు చూపు కార్యక్రమేనని, అన్ని చెరువులను బాగు చేసుకోవడం, తద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, బీబీనగర్, భువనగిరి చెరువులు కళకళలాడుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎవరూ ఊహించలేదని, అసలు భువనగిరి నియోజకవర్గానికి గోదావరి నీళ్ళు వస్తాయనే విషయం ఎవ్వరూ ఊహించలేనిదని, ప్రపంచంలోనే ఎత్తైన లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్టుతో ముఖ్యమంత్రి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని అన్నారు. గతంలో తాగునీరు సరిగా లేక ప్రతి గ్రామం, వార్డులలో ట్యాంకర్ల ద్వారా ఇబ్బందులు పడ్డామని, ఇబ్బందులను దాటుకుని ఈ రోజు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీళ్ళు అందుతున్నాయని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామంలో అందరూ బాగుంటారని, దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా, పెట్టుబడి సహాయం, రైతు కళ్ళాలు, సకాలంలో విత్తనాలు, ఎరువుల ఏర్పాటుతో రైతు సంక్షేమం కోసం పాడుతున్నదని, ఇంత గొప్ప ఆలోచనలతో గతంలో ఏ ముఖ్యమంత్రి పనిచేయలేదని, ప్రస్తుత అభివృద్ధి కళ్ళముందు కనబడుతున్న నిజమని, పేదవారిని, కులవృత్తులను కాపాడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ .. కాళేశ్వరం తెలంగాణు గర్వకారణమని అన్నారు. అందరం నాడు నేడు పరిస్థితులను చూస్తున్నామని, నీళ్ళు, నియామకాల కోసమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రావడం జరిగిందని, గతంలో సాగు, త్రాగునీరు సరిగా లేదని నీటి కొరత పోరాటం జరిగిందని, దానిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి కాళేశ్వరం లిఫ్ట్ ప్రాజెక్టు చేపట్టారని, 1500 కి.మీ దూరం నుండి గోదావరి నీళ్ళు మన రాష్ట్రంలో అందరికి అందించడం మామూలు విషయం కాదని, కోటి 80 లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యమని అన్నారు. ఈ రోజు 6 మీటర్ల భూగర్భ జలాలు పెరిగాయని, చెరువులు,కళాకళాలాడుతున్నాయని అన్నారు. రేపు ఊరూరా చెరువుల పండుగను నిర్వహించుకుంటున్నామని అన్నారు. సాగునీటి కెనాల్స్ ద్వారా నీటి పథకాల ద్వారా పచ్చదనం పెరిగిందని, వరి సాగుకు గతంలో ఒక సీజన్ వానాకాలం ఉంటే, జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సామర్థ్యం నుండి రెండు సీజన్‌లలో ఒక్కొక్క సీజన్‌కు 5లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పెరిగిందని అన్నారు. 24 గంటలు ఉచిత విద్యుత్ రరైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ .. ఇప్పుడు విద్యుత్ వృద్ధా చేయవద్ద అని రైతులకు చెప్పడం మనం సాధించిన ప్రగతి అని, ఒక కొత్త రాష్ట్రం తొమ్మిది ఏళ్ళలో జరిగింది. గతంలో జరగలేదని, ఇది ప్రజల ఆశయాల మేరకు సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా సాగునీటి రంగంలో కృషి చేస్తున్న నీటి పారుదల ఇంజనీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జూలూరు గౌరీశంకర్ రచించిన నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణం రచనను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొలుత జిల్లా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.శ్రీనివాస్ సాగునీటి రంగంపై ప్రగతి నివేదిక చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాగునీటి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే వీడియో చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి సీ.హెచ్.కృష్ణారెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్‌గౌడ్, జడ్పీటీసీలు బీరు మల్లయ్య, పుష్పలత, ప్రణీత, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల క్రిష్ణయ్య, మండల స్పెషల్ ఆఫీసర్లు, నీటి పారుదల శాఖ డీఈ, ఏఈలు, రైతులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# వండర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో లక్ష జనహారతి కార్యక్రమానికి చోటు



**సూర్యాపేట టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా బుధవారం సాగు నీటి దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కాళేశ్వరం జలాలకు లక్ష జనహారతి కార్యక్రమం వండర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకుంది. మంగళవారం సాయంత్రం నుండి బుధవారం మద్యాహ్నం 12 గంటల వరకు ఏడు మండలాల్లో నిర్వాహకులు నరేందర్‌గౌడ్, గంగాధర్‌లు పర్యటించారు. లక్ష మంది జనంతో కాళేశ్వరం జలానికి లక్ష జన హారతి అనుకున్నప్పటికీ కార్యక్రమంలో 1,16,142 మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు నిర్ధారించారు. అందులో 65,042 మంది మహిళలు ఉండగా 51,100 మంది పురుషులు ఉన్నారని తెలిపారు. మండలాల వారీగా సూర్యాపేట మండలం నుండి 8625 మంది పురుషులు, 11256 మంది స్త్రీలు, చివ్వెంల మండల నుండి 9785 మంది పురుషులు, 10,454 మంది మహిళలు, పెన్‌పహాడ్ మండలం నుండి 8125 మంది పురుషులు, 11,935 మంది మహిళలు, ఆత్మకూరు(ఎస్) మండలం నుండి 9521 మంది పురుషులు, 10156 మంది స్త్రీలు, జాజిరెడ్డిగూడెం మండలం నుండి 8152 మంది పురుషులు, 9985 మంది స్త్రీలు పాల్గొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం నిర్వాహకులు నరేందర్‌గౌడ్, గంగాధర్‌లు వేదిక మీద మంత్రి జగదీష్‌రెడ్డిని ఘనంగా సన్మానించి మెడల్‌తో పాటు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌తో పాటు కార్యక్రమాన్ని ఆసాంతం పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లను నిర్వాహకులు సత్కరించారు.

# రాష్ట్రాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేసిన ప్రభుత్వం: ప్రభుత్వ విఫ్



**తుర్కపల్లి ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సాగునటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి సాగునీటి రంగం, విద్యుత్ రంగం, త్రాగునీటి రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంలో మనం వెనకపడ్డామని, 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న ఈ తొమ్మిదేండ్ల కాలంలో అనేక విజయాలు సాధించామని తెలిపారు. సాగునీటి కల్పనకోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు, ఆయకట్టు సాధనలో వృద్ధి సాదించి సాగు విస్తీర్ణం అధికంగా పెరిగిందన్నారు. రాష్ట్రంలో త్రాగునీటి కల్పన పంటల దిగుబడిలో వృద్ధి, భూగర్భజలాలు మట్టం పెరుగుదల సాధించినట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ పరిధిలో తుర్కపల్లి మండలంలోని 14 గ్రామాలు, బొమ్మలరామారం 2 గ్రామాల్లో చెరువులను కలిపి మొత్తం 163935 వేల ఏకరాలకు సాగునీరు అంధించినట్లు తెలిపారు. 530 చెరువలు పునరుద్ధరణ పనులు చేపట్టినట్టు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఒక లక్ష ఆరవై ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందించాలమని ఆమె తెలిపారు. రైతును రాజుగా మార్చలనే ఉద్దేశ్యంతో గోదావరి జలాలతో ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి బంగారు తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జడ్పి వైసన చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, సర్పంచ్ యాట పోషమణి, ఉపసర్పంచ్ సీత రాజు, నీటిపారుదల శాఖ ఈఈ శైలజ, డీఈ శైలేందర్, తుర్కపల్లి ఎంపీడీఓ మానే ఉమాదేవి, బొమ్మలరామారం ఎంపీడీఓ సరిత, తుర్కపల్లి తహసిల్దార్ బ్రహ్మయ్య, బొమ్మలరామారం ఎంపీడీఓ సరిత, తుర్కపల్లి తహసిల్దార్ బ్రహ్మయ్య, బొమ్మలరామారం తహసిల్దార్ పద్మ సుందరి, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, సురేష్ నాయక్, దుబాల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మడలంలో కాళేశ్వరం జలాలకు ఘనగా లక్ష హారతులు

**కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు**



**పెన్‌పహాడ్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ద ఉత్సవాల్లో బాగంగా సాగునీటి దినోత్సవం పురస్కరించుకొని అపర బగీరదుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు అభివృద్ధి ప్రధాత రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూచనల అనుసారం కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను 350 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంలోని వివిధ గ్రామాల్లో నెర్రెలు బారిన చివరి భూములకు ఎస్ఆర్ఎస్పీ కాల్వల ద్వారా నీటిని అందించినందుకు గాను ప్రభుత్వం చేపట్టిన లక్ష జన హారతిలో బాగంగా మండలలోని కాల్వల పొడవున మహిళలు, రైతులు అధిక సఖ్యలో కదిలి వచ్చి మానవ హారంగా ఏర్పడి సంతోషం వ్యక్తం చేశారు. కాల్వలో ప్రవహిస్తున్న సాగునీటికి పురోహితులు వేద మంత్రాల నడుమ లక్ష హారతులు పట్టి పూలు జల్లి ప్రభుత్వానికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్‌రావు పర్యావేక్షించి తాను కూడా పూజలు నిర్వహించి పూలు జల్లారు. హాజరైన జనానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, బీఆర్ఎస్ మడల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, అధికారులు ఇరిగేషన్ ఈఈ దరావత్ బద్రు నాయక్, తాసిల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏఓ క్రిష్ణ సందీప్, ఎంఈఓ రవి, ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి, సర్పంచులు అంగోత్ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

